www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
బుధవారం
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి। 06, మార్చి 2024
సంపుటి: 5 సంచిక: 286, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక,
యందు పని చేయుటకు బ్యూరోలు,
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
86398 40328
రంగారెడ్డి, వికారబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ,
సూర్యపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట.
జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత



## ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

- మావోయిస్ట్ సంబంధాలను తోసిపుచ్చిన హైకోర్టు
- నిర్దోషిగా విడుదల చేస్తూ ఆదేశాలు

ముంబై,మార్చి5 (వెలుతురు): మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభించింది. సాయిబాబాతో పాటు మరో ఐదుగురిని బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేస్తూ మంగళవారం న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. దీంతో కొన్నేళ్లుగా జైలులో ఉన్న సాయిబాబా త్వరలో నాగ్‌పూర్ సెంట్రల్ జైలు నుంచి విడుదల కానున్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సాయిబాబాను 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు దోషిగా తేల్చింది. దేశంపై

మిగతా.. 2లో



## బిఆర్ఎస్‌కు వరుస దెబ్బలు

- పార్టీని వీడుతున్న నాయకులు
- పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా జారుకుంటున్న నేతలు

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. బీఆర్ఎస్‌లో పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో...నేతలంతా తమ దారి తాము చూసుకుంటున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను పక్కాగా అనుసరిస్తున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాల్సిన నేతలంతా...పక్క చూపులు చూస్తున్నారు. వారంరోజుల వ్యవధిలో ఇద్దరు ఎంపీలు బీజేపీ కండువా కప్పేసుకున్నారు. ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు పోతుగంటి రాములు, జహీరబాద్ ఎంపీ బీబీ పాటిల్... పార్టీకి రాంరాం చెప్పేశారు. వారిద్దరూ బీజేపీ కండువా కప్పుకోవడం జరిగిపోయింది. బీబీ పాటిల్‌కు

మిగతా.. 2లో



## ప్రపంచ కుబేరుడిగా అమెజాన్ అధినేత

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): ప్రపంచంలోనే అపరకుబేరుడిగా ఉన్న ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. 9 నెలల కాలంలో తొలిసారి బ్లూమ్‌బెర్గ్ వరల్డ్ రిచెస్ట్ బిలియనీర్ జాబితాలో స్థానాన్ని కోల్పోయారు. టెస్లా కంపెనీ షేర్లు 7.2 శాతం కుప్పకూలిపోయింది. దీంతో.. బిలియనీర్ల లిస్టులో తొలిస్థానంలో ఉన్న మస్క్ రెండో స్థానానికి పడిపోయారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 200.3 బిలియన్ డాలర్ల సంపదతో తొలిస్థానాన్ని దక్కించుకున్నారు. ప్రస్తుతం మస్క్ నెట్‌వర్త్

మిగతా.. 2లో



## భారత్‌ను మూడో ఆర్థికశక్తిగా
# తీర్చిదిద్దుతా..

- రాష్ట్రాలను లూటీ చేస్తున్న కుటుంబ పార్టీలు
- కుటుంబ పాలనకు నేను పూర్తిగా వ్యతిరేకం
- దేశ ప్రజలే నా కుటుంబం అన్న ప్రధాని
- సంగారెడ్డి సభలో విపక్షాలను ఏకిపారేసిన మోడీ

సంగారెడ్డి,మార్చి5(వెలుతురు): తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరణను వృథా కానివ్వనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మనమంతా కలిసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రపంచంలో తెలుగు వారి ఖ్యాతి వ్యాప్తిచెందిందని.. ఇది దేశానికి గర్వకారణమని చెప్పుకొచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు



మిగతా.. 2లో

## ముగిసిన ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన

- హైదరాబాద్ నుంచి ఒడిషాకు వెళ్లిన మోడీ
- బేగంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన ముగిసింది. సాయంత్రం సంగారెడ్డి నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి గవర్నర్ తమిళసై, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వీడ్కోలు పలికారు. ఆపై బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఒరిస్సాకు ప్రధాని బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు

మిగతా.. 2లో



## తెలంగాణలో మరో 47 మంది డీఎస్పీలు బదిలీ

- డీఎస్పీ ప్రణీత్ సస్పెండ్ చేస్తూ నిర్ణయం

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణలో పోలీసుల బదిలీల పర్వం కొనసాగుతోంది. మరో 47 మందిని బదిలీ చేస్తూ.. సోమవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేసిన డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావును సస్పెండ్ చేస్తూ.. డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కొద్దిరోజుల క్రితమే ఆయన్ను

మిగతా.. 2లో

## నేటికీ మంచినీటికి నోచుకోని పదిలక్షల ఆవాసాలు

- తెలంగాణలో గ్రామీణ నీటి సరఫరాకి సహకరించండి
- జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించాలి
- ప్రధాని మోడీకి వినతిపత్రం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మార్చి5(వెలుతురు): రెండు రోజుల తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంవాలకు సంబంధించి విజ్ఞప్తులు అందచేశారు. వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇంటింటికీ నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. దాదాపు పది లక్షల కుటుంబాలకు ఇప్పటికీ నల్లా నీళ్లు అందటం లేదు. సమీపంలోని నీటి వనరుల ద్వారా గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించింది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ అభివృద్ధికి, మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సహకరించండి. తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలి. 2022–23లోనే కేంద్ర ప్రభుత్వం డీపీఆర్ తయారీకి రూ,3 కోట్లు మంజూరు చేసింది. రూ.7700 కోట్ల అంచనా ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలి. ఈ కారిడార్ తో అటు శ్రీశైలం వెళ్లే యాత్రికులతో పాటు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లా వరకు 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దక్షిణ తెలంగాణ వైపు రవాణ మార్గాలు విస్తరిస్తాయని సిఎం తన లేఖలో పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్– రామగుండం, హైదరాబాద్–నాగ్పూర్ రహదారిపై రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వీటితో పాటు కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో 178 ఎకరాలు, 10 టీఎంసీల కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి పొన్నాల గ్రామ సమీపంలోని 1350 ఎకరాల మిలిటరీ డెయిరీ ఫామ్ ల్యాండ్స్ రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. లీజు గడువు ముగిసిన శామీర్ పేటలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ 1038 ఎకరాల భూములను తిరిగి అప్పగించాల న్నారు. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. అత్యున్నత విద్యా సంస్థలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం నెలకొల్పాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందులో భాగంగా హైదరాబాద్‌లో ఐఐఎం నెలకొల్పాలన్నారు. అందుకు అవసరమైనంత స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నాం. 5259 ఆయుష్మాన్ ఆరోగ్య

మిగతా.. 2లో

## గులాబీతోటలో చేరిన ఏనుగు

- కలసి పోటీ చేయాలని బిఆర్ఎస్, బిఎస్పీ నిర్ణయం
- కెసిఆర్‌తో బిఎస్పీ అధినేత ప్రవీణ్ కుమార్ చర్చలు
- కలసి ఎన్నికల్లో పోటీకి దిగుతామన్న కెసిఆర్
- మాయావతితో మాట్లాడుతానన్న వెల్లడి



హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణ రాజకీయాలు కీలక మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి.. బహుజన సమాజ్ పార్టీతో పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. కేసీఆర్‌తో సమావేశం

మిగతా.. 2లో

## బిజెపిలో మల్కాజిగిరి సీటు చిచ్చు



- ఎందరో ఆశలను తుంచేశారని వ్యాఖ్యలు
- భవిష్యత్ కార్యాచరణ తెలియచేస్తానన్న మురళీధర్ రావు

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ఎంపికలో బీజేపి అధిష్ఠానం అవలంబించిన తీరుపై పార్టీలో చిచ్చు రేగుతోంది. అలాగే పార్టీలో చేరిన వెంటనే ఎంపి సీట్లు కేటాయించడంపైనా అసంతృప్తి వెల్లడవుతోంది. ముఖ్యంగా మల్కాజిగిరి సీటుపై మురళీధర్‌రావు అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈటలకు టికెట్ కేటాయించినట్లు ప్రకటన వెలువడిన తర్వాత మురళీధర్‌రావు ఓ ట్వీట్ చేయడంతో కలకలం రేగింది. 'మల్కాజిగిరిలో నా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు.. త్వరలోనే అనుచరులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుస్తా, ఆపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా' అని ఆయన ట్వీట్ చేశారు. మల్కాజిగిరి టికెట్ కోసం బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్

మిగతా.. 2లో

## లక్షలాది మంది అర్హులకు అన్యాయం

- ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా మొత్తం బిల్లు వసూలు
- బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకునే వినియోగదారులకు ఎలాంటి బిల్లు వసూలు



చేయవద్దనే ప్రభుత్వ పథకంలో జరుగుతున్న పొరపాటు వల్ల లక్షలాది మంది అర్హులకు అన్యాయం జరుగుతుంది అని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేవలం 200 యూనిట్ల వరకు వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్లు ఇస్తున్నారు.. కానీ, ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా సరే మొత్తం 201 యూనిట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు

మిగతా.. 2లో



## గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో అక్రమాలపై సీఎం సీరియస్

- విజిలెన్స్ విచారణకు సీఎం ఆదేశం

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాలు ప్రారంభించినప్పటి నుంచీ ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక మొదలు గొర్రెల కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని చెప్పారు. విజిలెన్స్ ఇచ్చే ప్రాథమిక నివేదికలో ఏమైనా అవినీతి, అవకతవకలను గుర్తిస్తే వెంటనే ఈ వివరాలను ఏసీబీకి అప్పగించాలని సీఎం అధికారులకు సూచించారు. సచివాలయంలో పశు సంవర్ధక శాఖ, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్నిఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గుర్తు చేస్తూ.. అందులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా..

మిగతా.. 2లో

GeneralNEWS

## ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

**మొదటిపేజీ తరువాయి..**

యుద్ధం చేసే కార్యకలాపాలకు పాల్పడినందుకు దోషులుగా నిర్ధారించింది. అప్పటినుంచి ఆయన జైలులోనే ఉంటున్నారు. అయితే సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సాయిబాబా, ఇతరులు చేసిన అప్పీల్‌పై బాంబే హైకోర్టు నేడు తీర్పు వెలువ రించింది. నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు తీర్పును న్యాయమూర్తులు వినయ్ జోషి, వాల్మీకి ఎస్ఏ మెనెజెస్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. నిందితులపై కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని న్యాయమూర్తులు వినయ్ జోషి, వాల్మీకి ఎస్ఏ మెనెజెస్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. యాభై నాలుగేళ్ల సాయిబాబా వీల్‌చైర్‌కే పరిమితమైన దివ్యాంగుడు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్ లాల్ ఆనంద్ కళాశాలలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా సాయిబాబా చాలాకాలం పనిచేశారు. మావోయిస్టులతో సంబంధాలున్నట్టు ఆరోపణలపై జైలుపాలు కావడంతో 2021 ఫిబ్రవరిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం నుంచి ఆయనను తొలగించారు. ఈ క్రమంలో ఆయన కోర్టులోనే పోరాడారు. మావోయిస్టు లింక్ కేసులో జీఎన్ సాయిబాబా, హేమ్ మిశ్రా, మహేష్ టిర్కీ, విజయ్ టిర్కీ, నారాయణ్ సాంగ్లికర్, ప్రశాంత్ రాహి, పాండు నరోటే (మరణించారు)లను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నిర్దోషులుగా ప్రకటించింది. హైకోర్టు గతంలో నిర్దోషిగా విడుదల చేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేయడంతో సాయిబాబా అప్పీల్‌ను బాంబే హైకోర్టు మళ్లీ విచారించింది. జస్టిస్ వినయ్ జోషి, జస్టిస్ వాల్మీకి ఎస్ఏతో కూడిన ధర్మాసనం తీర్పును వెల్లడించింది. మావోయిస్టు సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాతో పాటు మరో ఐదుగురు నిందితులను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నిర్దోషులుగా ప్రకటించింది.

## తెలంగాణలో మరో 47 మంది డీఎస్పీలు బదిలీ

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వం డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయగా.. తాజాగా సస్పెండ్ చేయడం గమనార్హం. కాగా.. గతంలో ఆయన ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారన్న ఆరోపణలను ఎదుర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. గడిచిన నాలుగేళ్లలో మూడేళ్లపాటు ఒక పార్లమెంట్ పరిధిలో పనిచేసిన వారిని బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకే రాష్ట్రంలో పోలీసుల బదిలీల పర్వం జరుగుతోంది. ఇటీవలే ఐపీఎస్, ఐఏఎస్ లను ట్రాన్స్ ఫర్ చేయగా.. తాజాగా మరో 47 మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగింది. మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే ఆయన్ను సస్పెండ్ చేస్తూ తెలంగాణ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తూ.. తనకు ఇంకా మూడేళ్లు పూర్తి కాలేదని తప్పు సమాచారం ఇచ్చాడు. దానిపై విచారణ జరిపిన ఎన్నికల సంఘం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

## ప్రపంచ కుబేరుడిగా అమెజాన్ అధినేత

**మొదటిపేజీ తరువాయి..**

198 బిలియన్లుగా ఉంది. జెఫ్ బెజోస్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా మొదటిస్థానంలో నిలిచి రెండేళ్లు దాటింది. ఇప్పుడు మళ్లీ ఆధిక్యంలోకి వచ్చాడు. మంగళవారం నాటికి.. బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. అమెజాన్ వ్యవస్థాపకుడు బెజోస్ 200 బిలియన్ డాలర్ల నికర విలువతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నవ్యక్తిగా నిలిచారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బూమ్ నేపథ్యంలో బిగ్ టెక్ షేర్లలో నిరంతర లాభాల తర్వాత బెజోస్ అగ్రస్థానాన్ని తిరిగి పొందాడు. బెజోస్ చివరిసారిగా 2021లో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచాడు. అమెజాన్ షేర్లు ఈ సంవత్సరం వరకు 17% పెరిగాయి. ఇది ఒక సంవత్సరం క్రితం కంటే దాదాపు 90% ఎక్కువ. ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ రిటైలర్ అయిన అమెజాన్‌లో బెజోస్ 9% వాటాను కలిగి ఉన్నాడు. దాని స్టాక్ విలువ పెరగడంతో.. అతని ఆస్తుల నికర విలువ కూడా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం.. ఒకానొక సమయంలో బెజోస్ కంటే మస్క్ %వి%142 బిలియన్ల సంపదతో ధనవంతుడు. 2017లో మైక్రోసాఫ్ట్ కోఫౌండర్ బిల్ గేట్స్‌ను.. బెజోస్ ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా అధిగమించాడు. టెస్లా షేర్ల పెరుగుదల నేపథ్యంలో 2021లో బెజోస్ స్థానాన్ని మస్క్ కైవసం చేసుకున్నాడు. మస్క్, బెర్నార్డ్ ఆర్నాల్ట్, చైర్మన్, ఇప్పుడు బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో రెండవ, మూడవ అత్యంత సంపన్న వ్యక్తులు. ప్రస్తుతం వారి నికర విలువలు వరుసగా $198 బిలియన్లు మరియు $197 బిలియన్లుగా ఉన్నాయి. ఇప్పటి వరకూ టెస్లా స్టాక్ విలువ 24 శాతం తగ్గింది. గతేడాది కంటే ఇది 3 శాతం తక్కువ. ఫిబ్రవరి నెలలో చైనాలో అమ్మకాలు క్షీణించడంతో ఈసీ తయారీదారు షేర్లు సోమవారం 7 శాతం పడిపోయాయి. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 179 బిలియన్ డాలర్లతో నాల్గవ స్థానంలో, 150 బిలియన్ డాలర్లతో బిల్ గేట్స్ ఐదవ స్థానంలో ప్రపంచ సంపన్నులుగా నిలిచారు.

## ముగిసిన ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన

**మొదటిపేజీ తరువాయి..**

మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో పర్యటించిన మోదీ.. రూ.6 వేల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్ధీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే మంగళవారం ఉదయం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సంగారెడ్డికి బయలుదేరి వెళ్లిన ప్రధాని పటాన్‌చెరులోని పటేల్ గూడ చేరుకుని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. దాదాపు రూ.7వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మోదీ ప్రసంగించారు. అనంతరం సంగారెడ్డి నుంచి బయలుదేరి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఒరిస్సాకు ప్రధాని మోదీ పయనమయ్యారు. కాగా... ప్రధాని మోదీ పర్యటనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరంగా ఉండగా... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం పాత ఆనవాయితీని కొనసాగించారు. ఆదిలాబాద్ సభలో పాల్గొనడమే గాకుండా ప్రధానిని పెద్దన్నయ్యగా సీఎం సంబోధించారు. అయితే రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనంటూ బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్ అటాక్‌కు దిగింది.

## నేటికీ మంచినీటికి నోచుకోని పదిలక్షల ఆవాసాలు

**మొదటిపేజీ తరువాయి..**

మందిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర వాటాగా రాష్ట్రానికి రావాల్సిన రూ.347.54 కోట్లను వెంటనే విడుదల చేయాలి. భారత్ మాల పరియోజన జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా తెలంగాణకు ప్రయోజనంగా ఉండే ఎనిమిది ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కల్వకుర్తి-కొల్లాపూర్, గౌరెల్లి-వలిగొండ, తొర్రూర్-నెహ్రూనగర్, నెహ్రూనగర్-కొత్తగూడెం, జగిత్యాల-కరీంగర్ ఫోర్ లేన్, జడ్చర్ల-మరికల్ ఫోర్ లేన్, మరికల్-డియసాగర్ నిలిచిపోయిన టెండర్ల ప్రక్రియకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ లో ప్రధాన పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. సెమీ కండక్లర్లు, డిస్ ప్లే మ్యానుఫ్యాక్షరింగ్ రంగంలో కొత్త శకానికి నాంది పలికేందుకు ఇండియా సెమీ కండకర్ల మిషన్లో భాగంగా కేంద్రం సాయం అందించాలని సిఎం రేవంత్ తన వినతిలో పేర్కొన్నారు.

## ప్రజాభవన్‌నకు తరలివచ్చిన డిఎస్సీ అభ్యర్థులు

**హైదరాబాద్,మార్చి5(వెలుతురు):** డీఎస్సీ 2008 బాధితులు ప్రజా భవన్‌కు భారీగా తరలి వచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 300 మందికి పైగా అభ్యర్థులు తరలివచ్చారు.తమకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని బాధితులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. డీఎస్సీ 2008కి చెందిన వెయ్యి మంది బాధితుల 15 ఏళ్ల కన్నీళ్లను తుడవాలని అభ్యర్థులు కోరారు. ఈ అంశంపై సీఎం రేవంత్ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.

## టీ శాట్ సీఈవోగా బోదనపల్లి వేణుగోపాల్

**హైదరాబాద్,మార్చి5(వెలుతురు):** టీ శాట్(సాఫ్ట్‌నెట్) సీఈవోగా సీనియర్ జర్నలిస్టు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ పదవిలో వేణుగోపాల్ రెడ్డి రెండేండ్ల పాటు కొనసాగనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీ శాట్ సీఈవోగా సీనియర్ జర్నలిస్టు ఆర్ శైలేష్ రెడ్డి నియామకమైన సంగతి తెలిసిందే.

# గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో అక్రమాలపై సీఎం సీరియస్

**మొదటిపేజీ తరువాయి..**

అని ఆరా తీశారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు 3 వేల 955 కోట్ల రుణం ఇచ్చిన చేసిన నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రెండో విడతకు ఎందుకు రుణం ఇవ్వటం నిలిపివేసిందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ వివిధ అభ్యంతరాలు లేవనెత్తడం, అవకతవకలను గుర్తించిందని, తదితర కారణాలతో ఎన్సీడీసీ రుణం ఇవ్వలేదని అధికారులు సమాధానమిచ్చారు. ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డీడీలు చెల్లించి అందజేసిన లబ్ధిదారులకు ఎందుకు గొర్రెలను పంపిణీ చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రెండో విడతలో 85వేల488 మంది ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డబ్బు చెల్లించారని, దాదాపు 430 కోట్లు జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 2,20,792 మంది లబ్ధిదారులు ఇంకా డబ్బులు కట్టలేదని చెప్పారు. ఈ పథకం అమలు జరిగిన తీరుపై రకరకాల అనుమానాలున్నాయని, దీంతో పాటు చేపల పెంపకానికి సంబంధించి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఒక్కో లీటర్పై ఇచ్చే 4 రూపాయల ప్రోత్సాహకం మూడేండ్లుగా ఇవ్వటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. దాదాపు 203 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. స్పందించిన ముఖ్యమంత్రి ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి మండలంలో వెటర్నరీ హాస్పిటల్ తప్పకుండా ఉండాలని, 91 కొత్త మండలాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ సేవలను కొనసాగించాలని, అందుకు అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని చెప్పారు. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ చేపట్టిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాల్లో ఈ విభాగంలో ఏళ్లకేళ్లుగా పని చేస్తున్న వారికి వెయిటేజీ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలించాలని, వైద్యారోగ్య శాఖలో అమలైన వెయిటేజీ విధానాన్నిఈ విభాగంలోనూ వర్తించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# బిఆర్ఎస్‌కు వరుస దెబ్బలు

**మొదటిపేజీ తరువాయి..**

జహీరాబాద్ పార్లమెంట్ స్థానం, ఎంపీ రాములు తనయుడు భరత్‌కు నాగర్‌కర్నూలు ఎంపీ సీటు కేటాయించింది. వీరిద్దరు మొదటి జాబితాలోనే టికెట్ దక్కించుకున్నారు. మరికొందరు నేతలు కాషాయ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. వర్ధనపేటకు చెందిన ఆరూరి రమేశ్, వరంగల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి కూడా కారు వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి దంపతులు, తీగల కృష్ణారెడ్డిలు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. బద్రాచలం ఎమ్మెల్యే కూడా కారు దిగేందుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా జారు కుంటున్నట్లు తెలుస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఓటమి పాలయింది. మూడోసారి అధికారంలోకి వస్తామని భావించిన గులాబీ పార్టీ అంచనాలు తలకిందులు అయ్యాయి. మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమంటూ కొందరు నేతలు లెక్కలు వేసుకున్నారు. కేసీఆర్ కూడా మూడో సారి గెలుస్తామని చెప్పడంతో...ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు ముందుకు వెనుక ఆలోచించకుండా కారు ఎక్కేశారు. గులాబీ పార్టీ ఓవర్ లోడ్ అని తెలిసినా... అధికారంలోకి వస్తే పదవులు వస్తాయన్న ఆశతో కండువా కప్పేసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడంతో... రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. పార్టీ అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా మెల్లిగా కారు పార్టీకి గుడ్ చెప్పేస్తున్నారు. ఇటు కేంద్రం...అటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలలోకి నేతలు జంప్ అవుతున్నారు. ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరడం...అంతకుముందు పలువురు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడంతో కారు పార్టీలో కలవరం మొదలైనట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా వలసలు ఇలాగే కొనసాగుతాయా అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో మొదలైంది. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు... వలసలు ఏ స్థాయికి చేరుకుంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు కూడా ఇతర పార్టీల్లోకి వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఎంజాయ్ చేసిన నేతలు...గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. అయితే ఎంత మంది నేతలు వెళుతున్నా...బీఆర్ఎస్ హైకమాండ్ పెద్దగా స్పందించడం లేదు. దీనికి కారణాలు ఉన్నాయని సొంత పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ వీడే నేతలను బుజ్జగించాల్సిన అవసరం లేదని, అధికారం లేనప్పుడు పార్టీలో కొనసాగే ఆలోచన లేని నేతలు... బయటకు పోతే మంచిదని యోచనలో హైకమాండ్ ఉంది. అధికార కాంగ్రెస్ కూడా బిఆర్ఎస్‌ను ఖాళీ చేయించే పనిలో ఉంది. బిఆర్ఎస్‌ను దెబ్బతీసే పనిలో బిజెపి కూడా ఉంది.

# భారత్‌ను మూడో ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతా..

**మొదటిపేజీ తరువాయి..**

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం పటేల్‌గూడలో ఏర్పాటు చేసిన సభలో.. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ మోదీ తెలుగులో ప్రసంగం మొదలుపెట్టారు. తెలంగాణను రెండింతలు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ అని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేస్తామని చెప్పామని. చేశామా? లేదా? అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట చేస్తామని చెప్పాం.. చేశామా.. లేదా.. మోదీ ఇచ్చిన గ్యారెంటీ.. నెరవేరిందా? లేదా? అని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న దేశంగా భారత్ ఎదుగుతోందని అన్నారు. ఇప్పుడు మీకు మరో గ్యారెంటీ ఇస్తున్నా. కొన్నేండ్లలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దుతా.. మీకు మాటిస్తున్నా. ఇది మోదీ గ్యారెంటీ.. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. మోదీని తిట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. అలా ఎందుకు చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన వేల కోట్ల అవినీతిని ప్రశ్నించినందుకు తిడుతున్నారు. నేను వ్యక్తిగతంగా ఎవరిపైనా విమర్శలు చేయలేదు.. కుటుంబ పాలనపై ప్రశ్నించినందుకు నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. జమ్ము కశ్మీర్ నుంచి మొదలు తమిళనాడు వరకు కుటుంబ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి.. రాష్ట్రం మాత్రం అధోగతి పాలైంది. కుటుంబ పాలనను మేము వ్యతిరేకిస్తున్నాం. అందుకే మాపై వారు విమర్శలు చేస్తున్నారు. నేను కుటుంబ పాలనపై ప్రశ్నిస్తుంటే.. వారు మాత్రం నాకు కుటుంబం లేదని నాపై విమర్శలు చేస్తున్నారు. కుటుంబ పాలన చేసే వారికి దొంగతనం చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? కబ్జా, అవినీతి చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? ఒక్కో కుటుంబంలో 50 మంది వరకు దోచుకుతింటున్నారు.. ఇది ప్రజాస్వామ్యమా.. మోదీపై మా యుద్ధం కొనసాగిస్తామని చెబుతున్నారు. మోదీకి కుటుంబం లేకపోతే కుటుంబ పార్టీలన్నీ యుద్ధానికి దిగుతాయా? కుటుంబ పార్టీలన్నీ తమ కుటుంబమే ఫస్ట్ అనుకుంటాయి.. కానీ మోదీకి మాత్రం నేషన్ ఫస్ట్. వారికి వారి కుటుంబమే ముఖ్యం.. కానీ నాకు దేశ ప్రజలంతా ముఖ్యం. కుటుంబ పార్టీలు నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చుకున్నాయి. కానీ నేను అలా కాకుండా నాకు వచ్చిన గిఫ్టులను దేశ అభివృద్ధి కోసం వేలం వేస్తున్నా.. గంగా మాత సేవ కోసం ఉపయోగిస్తున్నా. నేను మీ సేవకుడిని. నాకు కూడా కుటుంబం ఉంటే.. నాకు వచ్చిన గిఫ్టులను, వేలం ద్వారా వచ్చిన డబ్బులను నేను పట్టుకెళ్లేవాడినేమో.. కుటుంబ పార్టీలకు చెందిన కొందరు నేతలు విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేశారు. వారు తమ కుటుంబం కోసం కోటలు కట్టించుకున్నారు. కానీ మోదీ ఇప్పటి వరకు తన కోసం ఒక్క ఇల్లును కూడా కట్టించుకోలేదు. కానీ ఇండ్లు లేని పేదల కోసం 4 లక్షల కోట్ల ఇండ్లను నిర్మించాడు. కుటుంబ పార్టీలు భూమి నుంచి ఆకాశం వరకు దేన్నీ వదలకుండా దోచుకున్నారు. కానీ మోదీ మాత్రం భూమి, ఆకాశం మాత్రమే కాకుండా పాతాళం వరకు ప్రతీ ఒక్క అవకాశాన్ని దేశాభివృద్ధి కోసమే చేస్తున్నారు. 140 కోట్ల మంది దేశ ప్రజలు మోదీ కుటుంబ సభ్యులే.. కాంగ్రెస్, ఇండియా కూటమి వాళ్లకు ఇంకా తెలియడం లేదు.. మోడీని దేశమంతా తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలంతా నేనే మోదీ కుటుంబమని చెబుతున్నారని ప్రధాని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బిబి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో మల్కాజిగిరి సీటు చిచ్చు

**మొదటిపేజీ తరువాయి..**

చైర్మన్ ఎం.కొమురయ్య, సీనియర్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్, మల్లారెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, సామ రంగారెడ్డి ప్రయత్నాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికలో ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు పోటీ చేశారు. ఈ సారి పోటీకి ఆయన ఆసక్తి చూపలేదు. మల్కాజిగిరి టికెట్ తనకే ఇస్తానని అధిష్టానం హామీ ఇవ్వడంతో మురళీధర్‌రావు నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రచారం చేసుకుంటున్నారు. ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కోసం ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటుచేశారు. చాయ్‌పే చర్చ కార్యక్రమాలతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. డిజిటల్ హిందూ కార్యక్రమాలను నిర్వహించారు. ఫిర్ ఏక్ బార్ మోదీ పేరుతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. టికెట్ ఖరారు చేసే రోజు కూడా మూసాపేటలో అభిమానులు, అనుచరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న వారికి టికెట్ ఇవ్వడం లేదంటూ సోషల్ మీడియాలో కార్యకర్తలు, అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నాయకులు ఎన్నికల్లో అభ్యర్థికి సహకరించకూడదని నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు వారు ఇటీవల ఓ సమావేశం నిర్వహించినట్టు తెలిసింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని విరించి ఆస్పత్రి చైర్మన్, లతా మా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలతకు కేటాయించడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులను కాదని, ఇతరులకు టికెట్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థానం నుంచి గతంలో రెండుసార్లు పోటీ చేసిన భగవంత్‌రావు, మాజీ డిప్యూటీ మేయర్ సుభా?షచందర్‌జీ, పొన్న వెంకటరమణ, రూప్‌రాజ్ టికెట్ ఆశించారు. ఈసారి టికెట్ భగవంత్‌రావు, సుభాష్ చందర్‌జీలో ఎవరికో ఒకరికి ఇస్తారని ఊహించారు. చివరకు మాధవీలతకు కేటాయించారు. మాధవీలత ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రాజాసింగ్ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

# గులాబీతోటలో చేరిన ఏనుగు

**మొదటిపేజీ తరువాయి..**

అయ్యారు. కలిసి పని చేయ డంపై చర్చించారు. పొత్తులు పెట్టుకోవాలని నిర్ణయంచుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు నుంచి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. మంగళవారం నాడు రాష్ట్ర బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి చర్చించారు. ఈ భేటీలో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై నిశితంగా చర్చించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించి సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు ఇరు పార్టీల అధ్యక్షులు ప్రకటించారు. విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఇరు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పని చేయాలని నిర్ణయించామన్నారు. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్నీ రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం అని కెసిఆర్ తెలిపారు. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయించు కున్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో భేటీ తర్వాత కేసీఆర్ ప్రకటించారు. బుధవారం బీఎస్పీ చీఫ్ మాయావతితో మాట్లాడతానని తెలిపారు. పొత్తు విధి విధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని బీఎస్పీకి కొన్ని సీట్లను కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఏర్పడిందని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాజ్యాంగానికి ఈ రెండు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. వీటి నుంచి తెలంగాణను కాపాడుకోవడానికే పొత్తులు పెట్టుకున్నామని.. అన్ని విషయాలు త్వరలోనే తెలియ చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటినీ దేశంలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని.. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుందని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు నెలలు కాకముందే కాంగ్రెస్ పై వ్యతిరేకత వచ్చిందన్నారు. ఐపీఎస్ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చిన ప్రవీణ్ కుమార్ బీఎస్పీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకుని విస్తృతంగా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీలైనంత వరకూ గట్టి అభ్యర్థులనే నిలబెట్టారు. తను జనరల్ నియోజకవర్గం అయిన సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఒక్క ఎమ్మెల్యే కూడా బీఎస్పీ తరపు నుంచి నెగ్గలేదు. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పొత్తు ప్రతిపాదన తెరపైకి వచ్చింది.

రెండు పార్టీలకు ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయంతో ముందడుగు వేసినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ పొత్తులకు వ్యతిరేకం. గతంలో కమ్యూనిస్టులతో పొత్తులు పెట్టుకుంటామని మాట ఇచ్చినా చివరికి హ్యాండిచ్చారు. ఒక్క మజ్లిస్ పార్టీతో మాత్రమే.. తెర వెనుక సహకారం ఉండేది. ఇప్పుడు మజ్లిస్ కూడా దూరమయింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు పెరిగాయి. సిట్టింగ్ ఎంపీలు పార్టీ మారుతున్నారు.

బీఎస్పీతో పొత్తులు పెట్టుకోవడం మంచిదన్న అభిప్రాయానికి కేసీఆర్ వచ్చారు. ఎన్ని స్థానాలు కేటాయిస్తారన్నది రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# లక్షలాది మంది అర్హులకు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి..**

అని పేర్కొన్నారు. వినియోగదారులు ప్రతీరోజు పొద్దున లేచి తాము ఎంత కరెంటు కాలుస్తున్నాము? మీటర్ ఎంత తిరుగుతుంది? అనేది చూసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన మండిపడ్డారు. 200 యూనిట్లు దాటితే 200 యూనిట్ల వరకు అయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించి.. మిగతా యూనిట్ల ధరను వినియోగదారుడు చెల్లించే విధంగా బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలని హరీశ్ రావు విన్నవించుకున్నారు.ఇక, తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్లరేషన్ కార్డులుంటే.. ప్రభుత్వం కేవలం 30 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తుందని హరీశ్ రావు అన్నారు. మిగతా 60 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతుంది.. హైదరాబాద్ నగరంలో కూడా 30 లక్షల మంది పేదలుంటే, కేవలం 10 లక్షల మందికే పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. కేవలం మూడో వంతు పేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.. రెండు వంతుల పేదలను విస్మరిస్తున్నారు.. ఇది సరైంది కాదు అని ఆయన పేర్కొన్నారు. ఇక ఒక రేషన్ కార్డు కింద ఒక కుటుంబాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు.. ఒక రేషన్ కార్డులో పేర్లున్న వారు రెండు మూడు కుటుంబాలుగా కూడా విడిపోయి బతుకుతున్నారు అని హరీశ్ రావు వెల్లడించారు.ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో వేర్వేరు అంతస్తుల్లో ఉంటున్నారు.. కానీ, ప్రభుత్వం వారందరినీ ఒకే కుటుంబంగా లెక్క కట్టి ఒక్కరికే పథకం వర్తింప చేస్తుంది అని హరీశ్ రావు అన్నారు. ఇది కూడా సరైన పద్ధతి కాదు.. ఎన్ని కుటుంబాలుంటే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలి.. నిజమైన పేదలకు న్యాయం చేయడమే మీ ప్రభుత్వ లక్ష్యమైతే.. మొత్తం 90 లక్షల పేద కుటుంబాలకు లబ్ది కలిగేలా చేయాలి.. అలా చేయని పక్షంలో ఈ పథకం కేవలం నామమాత్రంగానే మిగిలిపోతుందన్నారు. హామీల అమలుకు ప్రభుత్వమే తూట్లు పొడిచినట్లు అవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాము.. నిజంగా పేదలకు సాయం చేయాలనే చిత్తశుద్ధి మీకుంటే.. వెంటనేపై మూడు విషయాల్లో తక్షణం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఓబిసి సమ్మేళనాలకు

# బీజేపీ పిలుపు...

### రాష్ట్ర ఓబిసి కార్యదర్శి భువనగిరి ఇన్చార్జి జక్కలి రాజు యాదవ్.

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
జాతీయ బీజేపీ ఓబిసి మోర్చ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో "ఓబీసీ సామాజిక సమ్మేళనాల" నిర్వహించాలి అనే నిర్ణయం తీసుకోవడం జరిగినది. రాష్ట్ర పదాధికారులు, పార్లమెంట్ ఇన్చార్జిల తయారీ సమావేశం తయారీ సమావేశంలో ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్లో కనీసం 20 ఓబిసి సామాజిక సమ్మేళనాలు నిర్వహించాలి. అసెంబ్లీ సెగ్మెంట్లో కనీసం 3 సమ్మేళనాలు నిర్వహణ జరపాలి తెలిపారు. ఓబిసి మోర్చల రాష్ట్ర,జిల్లా, మండల పదాదికారులు మార్చి 15వ తారీకు లోపు సమావేశాలన్నీ పూర్తిచేయాలి కార్యకర్తలు,జాతీయవాదులు పాల్గొని సమ్మేళనాలు విజయవంతం చేయాలని జక్కలి రాజు పిలుపునివ్వడం జరిగినది.

రాచకొండ ఉత్సవాలకు

# శాంతిభద్రతలు కల్పించాలి

### ఏసీపీకి వినతి పత్రం ఇచ్చిన రాచప్ప సమితి కృష్ణ కుమార్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
రాచకొండ ఉత్సవాలకు శాంతి భద్రత కల్పించాలని రాచకొండ రాజప్ప సమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఏసీపి మధుసూదనారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేసి ఉత్సవాలకు విచ్చేయాలని ఆహ్వాన పత్రిక అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల



6 నుండి 10 వరకు జరిగే ఉత్సవాలకు ఇలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.. రంగారెడ్డి హైదరాబాద్ నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో రాచకొండ రాజప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, నిమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డికి

# జన్మదిన వేడుకలు

**వెలుతురు న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా:**
టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగినవి.. వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పుట్టినరోజు




కార్యక్రమం వారి స్వగ్రామమైన వెల్లంకి గ్రామంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేష్, ఉద్యమకారుల పోరంఅధ్యక్షులు నోముల శంకర్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్, టిఆర్ఎస్ నాయకుడు జడల శాంతి ,కుమార్ ,నాయకులు పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 8, మల్లికార్జున్ బస్తి లో స్వేరాజ్ మరియు డ్రైనేజ్ పనులను అధికారులు సన్యాసిరావు మరియు మహేందర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, మహేష్,జాకి, సుజాత తదితరులు పాల్గొన్నారు.





# సింధూర వైన్స్‌ను తొలగించాలి

### మాజీ మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎస్‌విఎస్ ప్రైడ్ అపార్ట్మెంట్ వాసులు..


**బోడుప్పల్: వెలుతురు:**
బోడుప్పల్‌లో ఎస్విఎస్ ప్రైడ్ వద్ద నూతనంగా ఎర్పాటు చేసిన శ్రీ సిందూర వైన్స్ & లిక్కర్ మార్ట్‌ని ఆ ప్రదేశం నుండి తొలగించాలని కోరుతూ మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి మరియు బద్రారెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎస్విఎస్ ప్రైడ్ అపార్ట్మెంట్ వాసులు.






## పాలకుల పాపం..

# పేదలకు శాపం...



### సాయి ప్రియలో కూల్చివేతలు - బాధితుల ఆందోళన

**మేడిపల్లి, వెలుతురు:**
పాలకుల ధన దాహం పేద ప్రజలకు శాపంగా మారింది. పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీలో రెవిన్యూ అధికారులు నిర్మాణాలను మంగళవారం కూల్చారు.సీలింగ్ భూమిలో నిర్మాణాలు చట్ట రీత్యా విరుద్ధం అంటూ...పోలీసు బందోబస్తు నడుమ మంగళవారం ఉదయం ఐదు గంటల నుండి కూల్చివేతలు ప్రారంభించారు.క్రమబద్ధీకరణ పేరుతో లక్షల్లో వసూలు చేసిన పాలకులు నేడు ముఖం చాటేయడంతో బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంతో పాలకులు ఆడుతున్న రాజకీయ చదరంగంలో పేద ప్రజలు పావులుగా మారారు. సీలింగ్ పేరుతో చిచ్చుపెట్టి పేద ప్రజల జీవితాలతో ఆడుకోవటం సరికాదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు.కబ్జా దారులను, డబ్బు పలుకుబడి ఉన్న వారిని వదిలిపెట్టి పిచ్చుక మీద బ్రమ్మాస్త్రంలా పేద ప్రజలపై అధికారుల కక్ష్య సాధింపు చర్యలు సరికాదని బాధితులు వాపోయారు.










# తెలంగాణ ప్రాంత భారత్ వికాస్ పరిషద్ నూతన అధ్యక్షులుగా డి.సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఈడి నాగరాజు, కోశాధికారిగా మాధవి లత

**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
హార్టిలీ కంగ్రాట్యులేషన్స్ నూతన ఎన్నికైనా తెలంగాణ ప్రాంత భారత్ వికాస్ పరిషద్
జనరల్ ఎలక్షన్స్ కూకట్పల్లిలోని భారత్ వికాస్ పరిషద్ ట్రస్ట్ భవన్ లో జరిగినవి
ఎన్నికైనా మెంబెర్స్, నూతన అధ్యక్షులు గా డి.సతీష్ గౌడ్ గారు, ప్రధాన కార్యదర్శి గా ఈడి నాగరాజు, ఉప అధ్యక్షులు గా గౌరీ శంకర్, ఉదయ్ శంకర్, ఫైనాన్స్ సెక్రటరీ గా (కోశాధికారి) మాధవి లత, జాయింట్ సెక్రెటరీస్ గా సాధశివ రెడ్డి, పరమేష్ సాదే, మహిళా ప్రముఖ్ గా శ్రీమతి అంభిక సురేందర్, ప్రాంత ఆర్గనైసింగ్ సెక్రటరీ గా సి.నవీన్, ప్రాంత సంస్కార కన్వీనర్ గా సాధన నర్సింహా చారి, ప్రాంత సంపర్క కన్వీనర్ గా శివ రామకృష్ణ, హార్టిలీ థాంక్స్ చీఫ్ గెస్ట్స్ ఎంవీ శర్మ, కే ఎస్ వి ఆర్ ప్రసాద్, అశ్విని సుబ్బా రావు, వీరా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## విమర్శలకూ ఓ హద్దుండాలి !

దొంగే దొంగా..దొంగా అన్నట్లుగా ఇప్పుడు బిఆర్ఎస్ తెలంగాణలో విమర్శలు చేయడంలో ముందు వరసలో నిలిచింది. పథకం ఏదైనా దానిపై విమర్శలు చేయడం మొదలు పెట్టింది. తెలంగాణను దోచుకున్న ఓ కుటుంబ సభ్యులు ఇప్పుడు అధికారం దక్కక పోవడంతో వచ్చిన ఉక్కపోతను భరించలేకపోతున్నారు. ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత వచ్చిందని నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పదేళ్లపాటు ప్రజలపై స్వారీ చేసి, వారిని అణచివేసి, తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కి, పెద్దమనుషులుగా చెలామణి అయిన వారే ఇప్పుడు...అధికారలేమితో ఆయాసపడుతున్నారు. కాళేశ్వరంపై కేంద్రం ఓ కమిటీని అధ్యయనం కోసం ఏర్పాటు చేసింది. ప్రాజెక్ట్ సమర్థతపై అధ్యయనం చేయనుంది. ఇదంతా కూడా రాష్ట్ర అభ్యర్థన మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే కాళేశ్వరంపై హైకోర్టులో జ్యుడిషియల్ విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేసింది. ఇవన్నీ తెలిసి కూడా బిఆర్ఎస్ యాగీ చేస్తోంది. కానీ ప్రధాని మోడీ కూడా పరిస్థితి, నిజాలు తెలిసికూడా విమర్శలు చేయడం ఆయన పదవికి హుందాగా లేదనే చెప్పాలి. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏం చేస్తోందని అంటూ ఆదిలాబాద్ వేదికగా చేసిన విమర్శలు ప్రధాని మోడీ అవగాహనా రాహిత్యాన్ని బయటపెట్టాయి. కాళేశ్వరం అవినీతిపై విచారణ చేయాల్సి ఉండగా.. తొక్కిపెట్టేందుకు చూస్తోందని చెప్పడం ద్వారా పచ్చి అబద్దాలు వల్లించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కు అవుతోందని,కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై మీరు తిన్నారంటే మీరు తిన్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాక మరోటి కాదు. ఎందుకంటే కాళేశ్వరంలో జరిగిన అవినీతే కాదు...అక్రమ, నాసిరకం కట్టడం పై కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే చర్యలకు పూనుకుంది.కానీ కేంద్రం ఈ విషయంలో కెసిఆర్‌ను వెనకేసుకుంటూ వచ్చింది. అవినీతి కేసుల్లో రక్షణ ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్‌లను అవినీతి కేసుల్లో రక్షిస్తూ మోడీ మాట్లాడడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. నిజానికి బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇది పదేపదే మోడీ ప్రస్తావించారు. మరి తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయంటే శూన్యం. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా ఏమీ జరగదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించడం ద్వారా తన హోదాను తక్కువ చేసుకున్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేసిన ప్రధాని తెలంగాణకు చేసిన మేలేంటో చెప్పివుంటే బాగుండేది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించే ముందు నిజాలు తెలుసుకుంటే మంచిది. రాజకీయ విమర్శలు చేసేముందు తమ హోదాను గుర్తు పెట్టుకుంటే మంచిది. నిజానికి నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పాటయింది. దాదాపు దశాబ్దంపాటు ఏలిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నిలువునా మోసం చేసింది. ప్రాజెక్టుల పేరుతో అప్పనంగా దోచేసుకున్నారు. ఉమ్మడి ఎపిలో అదే నినాదాన్ని ఎన్నికల ఆయుధంగా మలుచుకొని మరికొన్ని ఆకర్షణీయమైన హామీలతో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ సమాజం నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం నుండి, మరీ ముఖ్యంగా ఉద్యమాల నుంచి ఉద్భవించిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అద్భుతంగా పునర్నిర్మిస్తుందని అందరూ ఆశించారు. కానీ అప్పులు చేసి ప్రజలను వంచించారని తేలింది. అభివృద్ధి కోసమే అప్పులు చేశామని నమ్మబలికారు. కేవలం ఓ కుటుంబం కోసం తెలంగాణను తెచ్చుకున్నట్లు అయ్యింది. పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలన తర్వాత నేడు వెనక్కి చూస్తే ఎంతగా మోసపో యామో తెలుసుకుని ఆశ్చర్యపడాల్సి వస్తోంది. కాళేశ్వరం పేరుతో ఎంత దగా చేశారో కళ్లకు కడుతోంది. ఈ అవినీతిని గత పదేళ్లలో పదేపదే వల్లించిన మోడీ ఏనాడూ కెసిఆర్‌పై లేశమాత్రం చర్యకు కూడా దిగలేదు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి అన్ని వ్యవస్థలను విధ్వంసంచేసి తెలంగాణను తిరోగమనం లోకి తీసుకెళ్ళిందని విమర్శలు చేసిన బిజెపి పెద్దలు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. ఇవేవీ చేయకుండా ఇప్పుడే అధికారం చేపట్టి, అవినీతి బూజు దులుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్‌తో పోల్చడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన పలు సాగునీటి ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నా...వాటిని పూర్తిచేసే బాధ్యతను పక్కనపెట్టి, రీడిజైనింగ్ పేరుతో నిర్మాణ వ్యయాన్ని పెంచి, కాళేశ్వరం లాంటి తెల్లఏనుగులను సృష్టించిన అపర విశ్వామిత్రుడు మన కెసిఆర్. ప్రాణహిత- చేవెళ్ల ఎత్తిపోతల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరంతో దాదాపు లక్ష కోట్లు బూడిదలో పోశారు. అందిన కాడికి దోచుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు కావలసిన అన్ని అనుమతులను కేంద్ర ప్రభుత్వం నుంచి పొంది సుమారు రూ.38 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేసేందుకు పూనుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు పేరును కాళేశ్వరం ఎత్తిపోతల పథకంగా మార్చి, పూర్తిస్థాయిలో రీడిజైనింగ్ కార్యక్రమం మొదలు పెట్టింది. కేసీఆర్ ప్రభుత్వం తానే నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ కట్టాలని నిర్ణయించి ముందుకు వెళ్ళడం, ఇప్పుడది ఏ రూపంలో ఉందో ప్రపంచానికి తెలిసి వచ్చింది. దీనిపై కేంద్రం ఏనాడైనా చర్య తీసుకుందా అంటే లేదు. ఎందుకంటే లోపాయకారి అవగాహన అని చెప్పక తప్పదు. మరి అలాంటి వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతున్నారు. బిఆర్ఎస్‌తో లోపాయకారి ఒప్పందం కారణంగానే లిక్కర్ కేసులో కవితను దాచిపెట్టారని ప్రజలు గుర్తించలేదని అనుకుంటున్నారా..?కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయాలంటే మరొక 50,000 కోట్లు అవసరం ఉంటుందని స్పష్టమవుతుంది. అంతేకాకుండా ఇప్పటికే ఖర్చు చేసిన లక్ష కోట్ల పెట్టుబడికి ఎలాంటి ఫలితం రాలేదని అర్థమవుతుంది. వీటితో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అశాస్త్రీయమైనదని ఆర్థికంగా లాభసాటి కాదని స్పష్టంగా కాగ్ నివేదికలో పేర్కొనబడింది. కాగ్ నివేదిక అంతా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనిదే కదా..దీనిపై ప్రధాని మోడీ ఎందుకు అధ్యయనం చేయలేదో చెప్పాలి. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని తెలిసినా మిన్నకున్న కేంద్రం ఇప్పుడు కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా అభాసుపాలయ్యిందే తప్ప మరోటి లేదు. రాజకీయాల్లో హుందాతనం అలవర్చుకుంటే మంచిదని మోడీ లాంటి వారు గుర్తించాలి.

## స్మార్ట్ ఫోన్‌ను స్మార్ట్‌గా వాడుకోండి..

స్మార్ట్ ఫోన్స్ చేతికి వచ్చాక మనిషి జీవితం పూర్తిగా మారిపోయింది. ప్రతీ పనిని సెకండ్ల వ్యవధిలో వేళ్లపైనే పూర్తి చేసేస్తున్నాం. అమ్మడం, కొనడం, చూడడం, మాట్లాడడం ఇలా ఒకటేమిటి, సమస్తం స్మార్ట్ ఫోన్ ద్వారానే ౦అయిపోతున్నాయి. మొదట్లో మాట్లాడడానికి మాత్రమే ఉపయోగపడిన ఫోన్, ఇప్పుడు చేతిలో పట్టే మినీ కంప్యూటర్‌లా మారిపోయింది. ఒకప్పుడు ఫోన్ ఇంట్లో ఉండేది కాబట్టి మనం బయటకు వస్తే ప్రశాంతంగా ఉండేవారం. కానీ ఇప్పుడు ఎవరు లేకున్నా చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు అనే పరిస్థితికి వచ్చింది. ఈ స్మార్ట్ ఫోన్‌తో ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. కానీ ప్రస్తుతం విద్యార్థులు దీన్ని కేవలం వీడియో గేమ్స్ ఆడుకునేందుకు, సినిమాలు చూసేందుకు, సోషల్ మీడియాలో చాట్ చేసేందుకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. మనం కొంచెం స్మార్ట్‌గా ఆలోచిస్తే స్మార్ట్ ఫోన్‌ను చదువులో మంచి మార్కులు తెచ్చుకునేందుకు, సబ్జెక్ట్‌పై పట్టు సాధించేందుకు కూడా ఉపయోగించుకోవచ్చు. స్మార్ట్ ఫోన్‌ను వాడి విద్యార్థులు,పెద్దలు ప్రయోజనం పొందవచ్చునో, అట్లే ఎలా వాడకూడదో అన్న విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉంది.

స్మార్ట్ ఫోన్‌లో చాలా ఆప్స్లు ఉంటాయి. వీటిని సరిగా వినియోగించుకుంటే చాలా జ్ఞానాన్ని పొందవచ్చు. ముఖ్యమైన అంశాలను నోట్స్‌గా రాసుకునేందుకు నోట్‌పాడ్ ఉపయోగించ వచ్చు. ముఖ్యమైన చిత్రాలను, డాక్యుమెంట్లను మొబైల్‌లో దాచడం వల్ల అవసరమైనప్పుడు చదువు కోవచ్చు. వాయిస్ రికార్డుల ద్వారా కూడా మీరు చదివిన దానిని మళ్ళీ గుర్తు చేసుకోవచ్చు లేదా ముఖ్య అంశాలను మరోమారు వినడానికి ఉపయోగించు కోవచ్చు. మాతృభాషతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషలు చాలా మంది వచ్చు. కానీ ఉత్సాహవంతులు మొబైల్ ద్వారా చైనీస్, ఫ్రెంచ్, జర్మన్ లాంటి ఎన్నో అంతర్జాతీయ భాషలను నేర్చుకోవచ్చు. దీని ద్వారా మీకు జ్ఞానంతో పాటు ఇతర భాషల పట్ల ఆశక్తి కలుగుతుంది. కొనకుండానే వందల సంఖ్యలో మీకు నచ్చిన పుస్తకాలను చదువవచ్చు. సాహిత్యం పట్ల అవగాహన పెంచుకుని ఉన్నతులుగా మారవచ్చు. మీరు పట్టుదలతో చదువుతున్న సందర్భంలో క్యాలెండర్ కూడా రూపొందించుకోవచ్చు. దాని ప్రకారం చదువుతూ ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చు. మీరు కూర్చున్న చోటే అన్ని రకాల, అన్ని భాషాల దిన, వార, పక్ష, మాస పత్రికలు ఎప్పుడంటే అప్పుడు చదువుకోవచ్చు.

ప్రస్తుతం జరుగుచున్న అంశాలను పరిశీలించి ఎప్పటి కప్పుడు సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చు. అందమైన ఫోటోలు దిగడానికి కెమెరాగా ఉపయోగించుకోవచ్చు. కొత్త ప్రదేశానికి వెళ్ళేటప్పుడు అడ్రస్ తెలుసుకోవచ్చు. మనం ఎక్కడ ఉన్నామో లొకేషన్‌ను తెలియచేసే దాని ఆధారంగా మన వారికి అడ్రస్ తెలియచేయవచ్చు. రాత్రి వేళల్లో అత్యవసరానికి టార్చి లైట్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు. ఉదయం లేవడానికి అలారమ్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రత్యేక సందర్భంలో ఫోటోలతో కూడిన వీడియో తయారు చేసుకోవచ్చు. ఎపుడైనా



కాలక్షేపం కోసం పాటలు వినవచ్చు, వీడియోలు చూడవచ్చు. ఇప్పుడు కొన్ని అప్లికేషన్స్ ద్వారా నగదును మొబైల్ ఫోన్ నెంబర్ ద్వారా ఖాతాలోకి పంపే అవకాశం కూడా ఉంది. సృజనాత్మకత పెంచుకోవడానికి, మీకంటూ ఒక ప్రత్యేక హాబీ ఏర్పాటు చేసుకొనుటకు, దానికి సంబంధించిన పూర్తి సమాచారం మీ స్మార్ట్ ఫోన్ నుండి సేకరించవచ్చు. మీరు సినిమాకు వెళ్లాలంటే అక్కడ క్యూలో ఉండి, టికెట్స్ తీసుకోవలసిన అవసరం లేకుండా, మీ మొబైల్ ఫోన్ నుండి సినిమా టికెట్స్ బుక్ చేసుకోవచ్చు. అదే విధంగా బస్ టికెట్స్, రైలు టికెట్స్, దేవాలయాల్లో దర్శనం టికెట్స్ కూడా ముందుగానే బుక్ చేసుకొనే అవకాశం మీ చేతిలోనే ఉంది.

మహిళలు అల్లికలు, కుట్లు, పోతలు, రంగులద్దడం మొబైల్ లో చూస్తూ నేర్చుకొని ఆర్థికంగా కూడా సంపాదించుకొని అవకాశం ఉంది. ఒక ప్రాంత చరిత్ర లేదా ఒక వ్యక్తి చరిత్ర తెలుసుకోవాలంటే ఒక క్లిక్‌తో మొబైల్‌లో వచ్చేలా సాంకేతికత అభివృద్ధి చెందింది. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ అదే ఎక్స్ ద్వారా సెలబ్రిటీలు తమతమ స్పందనలు, ప్రతి స్పందనలు తెలియచేస్తున్నారు. ఈ మధ్య వెండితెరకు, బుల్లితెరకు పరిచయమైన వారు యూ ట్యూబ్ ఛానల్ ద్వారా పేరుగాంచిన వారే. వారు తమ స్వంత యూ ట్యూబ్ ద్వారా మొబైల్‌లో అభిమానులను కలిగి లక్షల్లో సంపాదిస్తున్నారు. మహిళలు తమకు వచ్చిన వంటలు, ప్రత్యేక అంశాలను కూడా ప్రపంచానికి తెలియచేస్తూ పేరుతో పాటు డబ్బు సంపాదించవచ్చు. మనకు ఏమీ రాకున్నా మొబైల్ ద్వారా తెలుసుకొనే అవకాశం ఉంది. అలాగే మనకు తెలిసింది మొబైల్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా రూపాయలు సంపాదించవచ్చు. కానీ మీకంటే తెలివైన సైబర్ మోసగాళ్ళు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి. మీ బ్యాంక్ ఖాతా వివరాలు, వన్ టైం పాస్ వర్డ్లు మాత్రం ఎవరితో పంచుకోవద్దు. తెలియని వారితో ఆన్‌లైన్ లో స్నేహం చేయవద్దు. మీ వ్యక్తిగత సమాచారం ఎవరికీ ఇవ్వకండి.

మీరెంత జ్ఞానాన్ని అయినా స్మార్ట్ ఫోన్‌తో సంపాదించవచ్చు, అయితే మీ అజ్ఞానం వల్ల నష్టాలు, కష్టాలు కూడా రావచ్చు. కాబట్టి జాగ్రత్త సుమా..

## మహిళలకు అండగా అనేక పథకాలు

తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ, సంరక్షణ పథకాలు అద్భుతంగా అమలవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఉచిత బస్సు, 500కే గ్యాస్ పథకం, గృహజ్యోతి కింది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు భరోసాగా మారిందని మంత్రి సీతక్క అన్నారు. మహిళా రక్షణతో పాటు, వారి కోసం చేపట్టిన వివిధకార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కోవాలని అధికార భావిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లతో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం నిర్వహించాలని అనుకుంటున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో పాటు ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులంతా ప్రబుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 8న నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలో మహిళలు ఆనందంగా ఉన్నారు. గ్యాస్ , గృహజ్యోతి పథకంతో మరింత ఆదరణదక్కింది.
క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం ఇస్తున్న గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సమస్యలకు అద్భుతమైన పరిష్కారం చూపిస్తూ అనేక



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేశారని కొనియాడారు. అందులో భాగంగానే మహిళా సంక్షేమానికి సంబంధించి అపూర్వమైన కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కేంద్రం బేటీ బచావో బేటీ
పడావో అంటూ కేవలం నినాదాలు ఇస్తున్న సమయంలో నిజంగా విద్యార్థులను చదివించి, సంరక్షిస్తున్న ప్రభుత్వం మనదే అని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనూ మహిళల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.కేంద్రం గ్యాస్ ధరలు పెంచడంతో మహిళలకు భారంగా మారడంతో 500కే సిలిండర్ ఇస్తున్నామని సీతక్క అన్నారు. ఎన్నికలయ్యాక ధరలతో మోదడం మోడీకి అలవాటుగా మారిందన్నారు. బండి సంజయ్ ఇతర నేతలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కటి లేదన్నారు. బీజేపీ నాయకులు మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. మనకు విద్వేషాలు, కొట్లాటలు ముఖ్యం కాదు. గలగల పారే గోదావరి జలాలు కావాలన్నారు. స్వల్పకాంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు వెళుతోందని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ అరచకాలపై చర్చలు పెట్టి నాయకులను ఎక్కడికక్కడే నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌కు తలనొప్పిగా సిపిఐ పట్టుదల

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. బిజెపి 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ కేవలం అధికారికంగా ఒక్కసీటులో అభ్యర్థి పేరును తెలిపింది. బిఆర్ఎస్ 4 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ క్రమంలో ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. కాంగ్రెస్‌లో ఆశావహులు పెరిగారు. నాగర్ కర్నూలు నుంచి మల్లురవి తాను పోటీ చేయడం ఖాయమని అంటున్నారు. ఖమ్మం సీటు కోసం పలువురు పోటీపడుతున్నారు. సిపిఐకి ఇప్పుడు సీటు కేటాయించడం కాంగ్రెస్‌కు తలనొపపిగా మారింది.

కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఖమ్మంఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని సీపీఐ కోరుతుంది.




ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశిస్తున్నట్లు కూనంనేని చెప్పారు. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి బలం అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమిలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఇప్పుడు ఆశావహులు పెరిగారు. 17 సీట్లలో కూడా అంతా పోటీలో ఉన్నారు. ఒక్కో సీటులో కనీసం పదిమంది రంగంలో ఉన్నారు. ఈక్రమంలో సిపిఐని సర్దుబాటు చేయడం కాంగ్రెస్ పార్టీకి అంత సులువు కాదు.

## విపక్షాల 'వాణి'కి చోటేది?

అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97 శాతం పని జరిగిందని, ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమని, ఏడు సెషన్లు 100% కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని, రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారని అంటూ 17వ లోక్‌సభ చివరి సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంతోషం వ్యక్తం చేశారు. పరోక్షంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముందెన్నడూ లేని విధంగా ఫలదాయకంగా ఈ సమయంలో పార్లమెంట్ పని చేసిన్నట్లు ఘనతగా చాటుకున్నారు. అయితే, వాస్తవానికి పార్లమెంట్ పని తీరు నానాటికీ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ, కేవలం మొక్కుబడిగా బిల్లుల ఆమోదం జరుపుకునేందుకు అన్నట్లుగా మారుతున్నాయి. ప్రభుత్వం తమకు వ్యతిరేకమైన స్వరాలు వినేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా విముఖంగా వ్యవ హరిస్తున్నది. ఈ ఐదేళ్ల కాలంలో డిప్యూటీ స్పీకర్ నియామకం లేకుండానే సభా కార్యకలాపాలు జరపడం గమనిస్తే ప్రతిపక్షాల పట్ల ఏర్పరచుకున్న అసహనాన్ని వెల్లడి చేస్తుంది.

1969 నుండి డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్ష నేతకు ఇవ్వడం ఓ సంప్రదాయంగా కొనసాగుతూ వస్తున్నది. ఈ సంప్రదాయం పాటించడం ఇష్టం లేకనే స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారి ఆ పదవికి అసలు ఎన్నికనే జరపలేదు. లోక్‌సభ పని తీరుపై పౌర సమాజ బృందాలు విడుదల చేసిన 'ఛార్జ్ షీట్' ఈ సందర్భంగా విభ్రాంతి కలిగించే అంశాలను వెల్లడి చేసింది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ప్రజాస్వామ్యానికి మాతృకగా చెప్పుకోవడమే గాని ఆచరణలో మన రాజకీయ పార్టీలు అత్యంత 'అప్రజాస్వామికం'గా మారుతున్నట్లు వెల్లడి అవుతుంది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చకు ఆస్కారం లేకుండా చేస్తూ, వారి ఆందోళనల నేపథ్యంలో సభా కార్యక్రమాలు జరిపే ప్రయత్నమే చేయకుండా, చివరి రెండు రోజులు హడావుడిగా చర్చలు లేకుండా, ప్రతిపక్ష సభ్యులను సభ నుంచి బహిష్కరించి బిల్లులను ఆమోదింప చేసుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. 97% పని జరిగిందని ప్రధాని ఏ విధంగా చెప్పారో గాని ఈ లోక్‌సభలో జరిగినన్ని తక్కువ సమావేశాలు ఇంతకు ముందెన్నడూ జరగలేదు.

17వ లోక్‌సభలో సుమారు 278 సెషన్స్ మాత్రమే జరిగాయి. వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో 1999 నుండి 2004 వరకు 13వ లోక్‌సభలో జరిగిన 423 సిట్టింగ్‌లతో పోలిస్తే ఇది దాదాపు 34% తక్కువ. 2020లో, కరోనా మహమ్మారి కారణంగా అనేక ఇతర దేశాలు చట్టసభల ఆన్‌లైన్ సమావేశాలను నిర్వహించాయి. కానీ ఆ సమయంలో మన దేశంలో కేవలం 33 సమావేశాలు మాత్రమే జరిగాయి. దాదాపు ప్రతి సెషన్ సమయంలో కూడా ప్రభుత్వం తన స్వంత ఎజెండాను పూర్తి కాగానే గడువుకన్నా ముందుగానే వాయిదా వేస్తూ వచ్చింది. 2020 నుండి 2022 మధ్య ఆ విధంగా వరుసగా ఏడు సెషన్‌లు షెడ్యూల్ కంటే ముందే ముగిశాయి. 2023లో జరిగిన చివరికి ప్రత్యేక సెషన్‌తో పాటు శీతాకాల



సమావేశాలు కూడా షెడ్యూల్ కంటే ముందే ముగిశాయి. షెడ్యూల్ కంటే ముందే సెషన్ ముగిసినప్పుడు, మిగిలిన రోజుల వ్యవధి కోసం అడిగే ప్రశ్నలన్నీ ముగిసిపోతాయి. ఇక ఆర్డినెన్స్‌ల జారీలో సహితం రికార్డు సృష్టించారు. యుపిఎ %××% ప్రభుత్వంలో 2004 -14 మధ్య 61 ఆర్డినెన్స్‌లు జారీ చేయగా, 2014 నుండి 2021 మధ్య 76 ఆర్డినెన్స్‌లు జారీ అయ్యాయి.

ఇప్పటి వరకు 17వ లోక్‌సభలో (డిసెంబర్ 21, 2023 నాటికి), లోక్‌సభలో 86 బిల్లులు, రాజ్యసభలో 103 బిల్లులను 2 గంటల కన్నా తక్కువ చర్చతో ఆమోదింపచేశారు. 2023 వర్షాకాల సమావేశంలో రాజ్యసభ ఫార్మసీ (సవరణ) బిల్లును కేవలం 3 నిమిషాల్లోనే ఆమోదించడంతో కొత్త రికార్డు సృష్టించబడింది. మరుసటి రోజు, లోక్‌సభ రెండు బిల్లులను సెంట్రల్ జిఎస్‌టి సవరణ, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి సవరణ బిల్లు 3 నిమిషాల్లో ఆమోదించింది! గత పార్లమెంట్ సెషన్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలో కేవలం మూడు బిల్లులు మాత్రమే ఉన్నాయి.అయితే ఎజెండాలో అసలు చేర్చని మరో 3 కొత్త బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2009- 2014 మధ్య అన్ని బిల్లులలో 71% స్టాండింగ్ కమిటీలకు పంపగా, 2019 నుండి 16% బిల్లులు మాత్రమే స్టాండింగ్ కమిటీలకు పంపారు. 2014 నుండి 2021 మధ్య పార్లమెంటులో ప్రవేశపెట్టిన 301 బిల్లులలో 24.5% బిల్లులు మాత్రమే సంప్రదింపుల కోసం సర్క్యులేట్ చేశారు. అయితే, ఈ 74 బిల్లులలో కనీసం 40 బిల్లులను సభా సంప్రదాయాల ప్రకారం అందుకు కనీసంగా 30 రోజుల వ్యవధి ఇవ్వలేదు. కీలకమైన మూడు క్రిమినల్ బిల్లులను అధ్యయనం చేసిన బిజెపి ఎంపి అధ్యక్షతన హెూం వ్యవహారాల కమిటీ ప్రజల నుండి అభిప్రాయాలను ఆహ్వానించలేదు.

ఈ బిల్లుల తయారీ ప్రక్రియలో కమిటీ హడావిడిగా వ్యవహరించిన తీరు, ఎంపిక చేసిన వ్యక్తులను మాత్రమే కమిటీ ముందు అభిప్రాయలు చెప్పేందుకు ఆహ్వానించడం పట్ల పలువురు ప్రతిపక్ష ఎంపిలు అసమ్మతిని వ్యక్తం చేశారు. 2014 నుంచి కేవలం ఐదు బిల్లులు మాత్రమే ఉమ్మడి పార్లమెంటరీ కమిటీలకు వెళ్లాయి. 2016 నుండి 2023 మధ్య, సగటున, బడ్జెట్‌లో 79% చర్చ లేకుండానే ఆమోదించారు. ప్రతి మంత్రిత్వ శాఖ పద్దులను వివరంగా పరిశీలించడానికి స్టాండింగ్ కమిటీలనుఅవకాశం కల్పించేందుకు బడ్జెట్ సెషన్‌కు మధ్యలో విరామం ఇస్తారు. 2016లో 40 రోజులుగా ఉన్న విరామాన్ని 2021లో 20 రోజులకు తగ్గించారు. ఈ వ్యవహారాలను చూస్తుంటే చట్టాలపై, బడ్జెట్ పద్దులపై సమగ్రమైన చర్చల పట్ల ప్రభుత్వం ఏమాత్రం ఆసక్తి చూపలేదని, హడావుడిగా వాటి ఆమోదం పట్లనే శ్రద్ధ చూపిందని స్పష్టం అవుతుంది.అత్యాధునిక వసతులతో, ఛేదించే అవకాశం లేని భద్రతా ప్రమాణాలతో నిర్మించామని చెప్పుకున్న నూతన పార్లమెంట్ భవనం లో తొలి సమావేశంలోనే మొత్తం దేశం దిగ్భ్రాంతి చెందే విధంగా భద్రత ఉల్లంఘన బయటపడింది. దీనిపై చర్చ జరగాలని, ప్రధాని, హెూంమంత్రి ఓ ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన 146 మంది ఎంపిలను సస్పెండ్ చేసి నూతన చరిత్ర సృష్టించారు.

ఏ ప్రజాస్వామ్య దేశంలో ఈ విధంగా జరిగి ఉండదు. పార్లమెంట్ బయట, టివి ఇంటర్వ్యూలలో ఈ ఘటనపై యధేచ్ఛగా మాట్లాడారు గాని పార్లమెంట్‌లో నోరు విప్పకపోవడం సభపట్ల అమర్యాదగానే భావించాల్సి ఉంటుంది. ఎంపిల సస్పెన్షన్ తర్వాత, ప్రభుత్వం మూడు క్రిమినల్ బిల్లులు, టెలికమ్యూనికేషన్ బిల్లు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లు మొదలైన అనేక కీలకమైన బిల్లులను ఉభయ సభల ముందుకు తీసుకు రావడంతో సరైన చర్చ లేకుండా వాటిని ఆమోదింప చేసుకోవడం కోసమే ప్రభుత్వం ఆ విధంగా వ్యవహరించినట్లు అనుమానించాల్సి వస్తుంది. 2023 శీతాకాల సమావేశాల సమయంలో ప్రతిపక్ష ఎంపిలు అడిగే దాదాపు 290 ప్రశ్నలు సభ నుండి సస్పెండ్ కావడంతో తొలగించారు. సస్పెండ్ అయిన కారణంగా వారి ప్రశ్నలను తొలగించాలనే నియమాలు ఎక్కడా లేకపోయినా ప్రభుత్వం ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి రావడం పట్ల ప్రభుత్వంలో అసహనం వ్యక్తం అవుతుంది. మొత్తం మీద రాను రాను మన పార్లమెంట్ సమావేశాల ప్రమాణాలు దిగజారుతూ ఉండటం ఆందోళన కలిగిస్తుంది.



## అవిశ్వాసంనికి హాజరు గాని కౌన్సిలర్లు

### చైర్ పర్సన్‌గా కొనసాగనున్న గుండ్లపల్లి హరిత

**తుర్కయంజాల్, వెలుతురు:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ వై చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం కౌన్సిలర్లు ఒక్కరు కూడా హాజరు కాకపోవడంతో మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ వార్డు కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారంగా అనంత రెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మార్చి 5 ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశాన్ని కౌన్సిలర్లు ఎవరు హాజరు కాకపోవడంతో మున్సిపల్ యాక్టు జీవో ఎం ఎస్ నెంబర్ 835 ప్రకారం సుమారు 11 గంటల నుండి 11:30 వరకు వేచి చూసిన అధికారులు కౌన్సిలర్స్ ఎవరు హాజరు కాకపోవడంతో మరో గంట అంటే 12:30 వరకు బల పరీక్ష పొడిగించడం జరిగింది. అప్పటికి కౌన్సిలర్స్ రాకపోవడంతో అవిశ్వాస తీర్మానాన్ని అయిపోయినట్లు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ప్రిసీడింగ్ అధికారి అనంత రెడ్డి ప్రకటించారు. తదుపరి చర్యలకు జిల్లా కలెక్టర్ కి పంపించడం జరుగుతుంది. దీంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్‌గా గుండ్లపల్లి హరిత మళ్లీ కొనసాగనున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వార్డు కార్యాలయం పరిసర ప్రాంతంలో పెద్ద ఎత్తున పోలీసులను బంధబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయంలో మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**శంకర్‌పల్లి మార్చి 5 (వెలుతురు):** శంకర్ పల్లీ మండలం లోని దండు మురలిదర్ ఫంక్షన్ హాల్ లో మండల సీనియర్ నాయకులు దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ పామెన భీమ్ భరత్. అనంతరం వారిని శాలువాతో సత్కరించి పూల మాలతో సన్మానించారు. అనంతరం దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి 100 మంది తన



అనుచరులను సాధనంగా ఆహ్వానిస్తూ భీమ్ భరత్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఎండి ఇజాజ్, యాదయ్య , బద్ధం కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుపల్లీ పెంట రెడ్డి, షేరి అనంతరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ పూజలు

**మేడిపల్లి, వెలుతురు:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి 13వ డివిజన్‌లో గల పీ అండ్ టీ కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మునిరాజ్ కళ్యాణ మహోత్సవం ఘణంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి



రవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జంగా చారి, పవన్ గౌడ్, కవిడె కుమార్, మజర్, నాగరాజు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, రామచంద్రారెడ్డి, మోటే ఐలయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 05:**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో కేంద్రం పీకేఆర్ స్వగృహంలో కళ్యాణ లక్ష్మి చెక్ పంపిణిలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోల సంజీవ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీమ్



లు వాటి ప్రయోజనలు ప్రజలకు వివరంగా తెలియజెయవలసిందిగా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండలం పార్టీ అధ్యక్షులు మధుసూదన్. నారగౌడ్. సంగమేష్ సెట్ మాజీ సర్పంచ్ లు . ఆర్ ఎన్ సంతోష్. పెరుమాడ్లు. దేవేందర్ మాజీ సర్పంచ్. మాజీ ఎంపీటీసీ శ్రీను . గంగారెడ్డి పట్టణ అధ్యక్షులు. నాగభూషణం . సర్పంచ్ లు. ఎంపీటీసీ లు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సరైన పర్మిట్ రూమ్ లేక రోడ్డు పక్కనే మద్యం సేవిస్తున్న మందుబాబులు

### శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని కనక దుర్గా వైన్స్ వారి నిర్వాకం

### వైన్స్ యజమానులకు తెలిపినా, పట్టించుకోని వైనం

### చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ

**శంకర్‌పల్లి, మార్చి 05 (వెలుతురు):**
శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్లో గల కనకదుర్గ వైన్స్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మందుబాబులు వైన్స్ షాప్ పక్కనే గల కాళీ స్థలంలో బహిరంగ మద్యం సేవిస్తున్నారు. ఉదయం వైన్స్ షాప్ తెరవగానే మొదలు, సాయంత్రం వైన్ షాప్ బంద్ చేసే వరకు వైన్ షాప్ పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో మందుబాబులు బహిరంగంగా మద్యం సేవిస్తున్న, ఆ కాళి ప్రదేశం రోడ్డు పక్కనే ఉన్న రోజు నిత్యం అటు నుంచి రాకపోకలు సాగించే పోలీసు వారు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరం. మందుబాబులు మద్యం సేవిస్తున్న కాళీ ప్రదేశం పక్కనే స్టేట్ బ్యాంక్ ఉండడం, ఆ బ్యాంకుకు రోజు వందలాదిమంది ప్రజలు వస్తూ పోతూ ఉంటారు. ఇక్కడ చిన్నపిల్లలు చదువుకునే బచ్పన్ స్కూల్ కూడా ఉంటుంది. రోడ్డు పక్కనే వైన్స్ ఉండడం ఆ వైన్స్ పక్కన కాళి ప్రదేశంలో మందుబాబులు మద్యం సేవిస్తున్న, ఎస్బిఐ బ్యాంకు వారు గాని పాఠశాల వారు గాని, శంకర్ పల్లి మున్సిపల్ వారు గాని,ఎక్సైజ్ శాఖ వారు గానీ పట్టించుకోక పోవడం బాధాకరం.

### లక్షల్లో టెండర్లు, కోట్లలో ఆదాయం

లక్షల్లో టెండర్లు, కోట్లల్లో ఆదాయం గడుస్తున్న ప్రభుత్వాలు మందు బాబులు మద్యం సేవించే పర్మిట్ రూముల శుభ్రతపై నిఘా ఉంచడం ఎంతో అవసరం. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం తప్పు కాదా అని మందు బాబులను అడగగా, వైన్స్ లో పర్మిట్ రూమ్ శుభ్రంగా లేకపోవడం వల్లనే పక్కనే ఉన్న బహిరంగ ప్రదేశంలో మందు తాగవలసి వస్తుందని మందుబాబుల ఆరోపణ. లక్షల్లో టెండర్లు వేసే




వైన్స్ షాప్ యజమానులు అదే లక్షల రూపాయలు మందు రూపంలో కొంటున్న మందుబాబులు ప్రశాంతంగా తాగేందుకు సరియైన పర్మిట్ రూమ్ వసతి కల్పించడంలో విఫలమవుతున్నారు. వైన్ షాప్ యజమానులు పరిశుభ్రమైన పర్మిట్ రూమ్ ఏర్పాటు చేసినట్లయితే మందుబాబులకు ఈ విధంగా రోడ్డు పక్కనే బహిరంగ ప్రదేశంలో మందు సేవించవలసిన పరిస్థితి ఉండదు.

### ఎక్సైజ్ శాఖ వారి నిఘా లోపం

ఎక్సైజ్ శాఖ వర్ణిగా లోపమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల మధ్య సేవిస్తే కఠినంక వివరించే పోలీస్ వారు, పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డు పక్కనే మందు బాబులం మద్యం సేవిస్తున్న చూసి చూడ నట్టు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి మరి.

నిత్యం వేలాది వాహనాలు సాగించే ఆ మెయిన్ రోడ్డు పక్కనే, మందుబాబులు మద్యం సేవిస్తూ అటు ఇటు తోలుతూ ఉండడం, కొన్నిసార్లు ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ వారు వెంటనే స్పందించి, మందుబాబులు వైన్స్ పక్కనే ఉన్న కాళీ ప్రదేశంలో మందు సేవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ విషయంపై వైన్స్ యాజమాన్యాన్ని సంప్రదించగా...
ఈ విషయంపై వైన్స్ యజమాని సంప్రదించగా, వారికి ఏం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. మద్యం అమ్మడం వరకే వారి వంతుగా వ్యవహరిస్తున్నారు.

## విధులు మరిచిన ప్రత్యేక అధికారులు...

### ఒక్కసారి కూడా గ్రామాన్ని సందర్శించని స్పెషల్ ఆఫీసర్స్

### గ్రామాలలో తిష్ఠ వేసిన సమస్యలు.

**శంకర్‌పల్లి మార్చి 05 (వెలుతురు) :**
గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ప్రతి రెండు లేదా మూడు గ్రామాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అధికారులను నియమించి 40 రోజులు గడుస్తున్నా కొంతమంది అధికారులు మాత్రం ఇప్పటివరకు నియమించిన గ్రామానికి వెళ్లకపోవడం ఆశ్చర్యంగా ఉంది. శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామానికి నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్ ఇప్పటివరకు గ్రామాన్ని ఒక్కసారి కూడా సందర్శించకపోవడం చాలా విడ్డూరం.




గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయి అని చెప్పినా కూడా ఆయన తీరు మారడం లేదు.

వేసవికాలం సమీపిస్తుండడంతో గ్రామాలలో నీటి సమస్యలు మరియు పారిశుద్ధ సమస్యలు చాలా దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో సమస్యలు తీర్చాలి అని వివిధ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్ద పీట : మంత్రి సీతక్క

**శంకర్‌పల్లి: మార్చి 05 (వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే యువతకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర గిరిజన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి మండల, మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొనింటి శశికాంత్ ఆధ్వర్యంలో సచివాలయంలో మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతను తాగుబోతులుగా తయారుచేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నోటిఫికేషన్లు వేసిన కల్వకుంట్ల కుటుంబమే లీకులు చేస్తూ యువత జీవితాలతో చెలగాటమాడాలని గుర్తు చేశారు. పదేళ్లు పాలించిన సిఎం కెసిఆర్ ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏళ్లుగా నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు రావాలంటే నిరుద్యోగులే కార్యకర్తలు కావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా నింపారు. మంత్రిని కలిసిన వారిలో బొమ్మిడి మల్లారెడ్డి, మల్లేష్, శ్రీధర్, సిహెచ్ శ్రీధర్, ప్రశాంత్, షఫీ, సాయి ఉన్నారు.



## ఎమ్మెల్యే కాలే యాదయ్యా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే ఆలోచన ఉంటే దయచేసి విరమించుకోండి..

### 2014 ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచి కార్యకర్తలు మోసం చేసావ్.

### కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మళ్ళీ ఇప్పుడు రావడానికి ప్రయత్నించకండం సిగ్గుచేటుయూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్ 2014 ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భుజాలు కాయం కాయలు కాయంగా పార్టీ జెండాను పట్టుకొని ప్రతి ఊరు తిరుగుతూ నిన్ను గెలిపించారు కానీ నువ్వు కార్యకర్తల కష్టాన్ని వృధా చేస్తూ అందరిని నమ్మించి మోసం చేసి అప్పుడు అధికారం ఉన్న టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళినవ్. వెళ్ళిన 9 సంవత్సరాలలో నియోజకవర్గం లోని ప్రతి మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్త లను చాలా ఇబ్బంది పెట్టావ్. 2023 ఎలక్షన్ లో తప్పిదారి 268 లతో గెలిచి దిక్కు తోచని స్థితిలో ఎటు వెళ్ళాలో అర్థం కాక ఇప్పుడు మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నువ్వు చేస్తున్న ప్రయత్నాలు ఊసరవెల్లిని గుర్తు చేస్తున్నాయి. మీకు నిజంగా నీతి నిజాయితీ ఏదైనా ఉంటే దయచేసి కాంగ్రెస్ పార్టీలోకి రావద్దు,అలాంటి ఆలోచన ఉంటే విరమించుకోవాలని ,గత 10 సంవత్సరాలు అధికారం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ జెండాను నమ్ముకుని కష్టపడ్డారు ఇప్పుడు అధికారం రాగానే ప్రతి ఒక్కరు పార్టీలోకి వచ్చి విత్తనం చేసిన చాలా బాధాకరంగా ఉంది. కాబట్టి నాయకులు కూడా కష్టపడిన కరకలను గుర్తించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.






## నూతన సీఐని సన్మానించిన
# బీజేపీ నాయకులు

**చేవెళ్ల (వెలుతురు న్యూస్):**
ఇటీవల అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో సీఐగా నూతన భాద్యతలు స్వీకరించిన వెంకట రమణా రెడ్డిని మంగళవారం అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్, చేవెళ్ల రిపోర్టర్ గొంగుపల్లి శ్రీపాల్, పవన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినట్లు వారు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా వారితో సీఐ మాట్లాడుతూ.. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని తెలిపినట్లు పేర్కొన్నారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### బిజెపి సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా

**శంకర్‌పల్లి మార్చి 05 (వెలుతురు):**
దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బిజెపి సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మోకిల బిజెపి నాయకులు వాసుదేవ్ కన్నాను మర్యాదపూర్వకంగా




కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బిజెపి బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి అభివృద్ధిని చేసే అవకాశం కల్పించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వాసుదేవ్ కన్నా కోరారు.

## ప్రధాని మోడీ సభకు భారీగా బయలుదేరిన దేవరంపల్లి బీజేపీ నాయకులు

**జహీరాబాద్, 05 మార్చి, వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం పటేల్ గూడెంలో మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే బిజెపి విజయ సంకల్ప సభలో పాల్గొనడానికి జహీరాబాద్ నియోజవర్గం దేవరంపల్లి



గ్రామం నుండి బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ హరీష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు బయలుదేరి వెళ్ళారు. బీజేపీ విజయ సంకల్ప కార్యక్రమంలో పాల్గిన్నవారిలో భాగ్యరం, నరసింహులు, మహేష్, శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, హైమద్, అజయ్, నారాయణ, సంగ మేశ్వర్ తదితరులు యున్నారు.

## జ్ఞాన్ వికాస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వెలుతురు, ప్రతినిధి కంగ్టి:** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రములోని జ్ఞాన్ వికాస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు అవ్వడముతో కలెక్టర్‌గా దామ చైతన్య, డిఈఓగా ప్రశాంత్, మండల విద్యా శాఖాధికారిగా మనీషా, ప్రధానోపాధ్యాయులుగా పూజ, ఉపాధ్యాయులుగా అనుదీప,శివాని, అనుష్క, అభినందన, అక్షిత, శ్రేయ,అంబిక, శివకుమార్, శ్రీకాంత్, అభిషేక్, వీరెస్ స్వామి మిన్నగువారు తమ,తమ విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నేడు ఉపాధ్యాయులుగా పనిచేసిన విద్యార్థులు తమ అనుభవాన్ని తోటి విద్యార్థులతో పంచుకొంటూ ఉపాధ్యాయుల కష్టమేంటో తెలిసొచ్చిందన్నారు,కావునా పాఠశాలలో విద్యార్థులంతా ఉపాధ్యాయులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని తోటి విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ రైతులపై అటవీ అధికారుల
# వేధింపులు మానుకోవాలి

### రాచకొండ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అటవీ అధికారులు
### అటవీ అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు
### గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్లే రాచకొండ భూ సమస్యలు
### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి ఐలయ్య యాదవ్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
రాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు మానుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు.

సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులను అటవీ భూములని అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో బాధితులతో కలిసి....

ఎండిపోయిన వరి పంటలను. మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్ రాచకొండలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్నా భూములలో.. ఎండిపోతున్న వరి పంటను కాపాడుకోవడం కోసం బోర్లు వేద్దామనుకుంటున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.

అటవీ అధికారుల వల్ల సాగు చేసి పెట్టుబడి పెట్టి చేతికొస్తున్న సమయంలో వరి పంటలను కాపాడలేక రైతులను నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో గత కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు రైతులకు భూములు



ఇస్తే .. భూమి రికార్డుల ప్రక్షాళన పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో పాత పట్టా పాస్ బుక్కులను నిలిపి వేసింది అన్నారు . అప్పటి ప్రభుత్వ నిర్వాకంతో రాచకొండ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని... గత ప్రభుత్వ మంత్రులు ఇక్కడికి వచ్చిన సందర్భంగా అటవీ భూములపై హక్కులు కల్పిస్తామన్న హామీని విస్మరించి రైతులకు భూములపై ఉన్న హక్కులను తీసేసిందన్నారు.

గత సంవత్సరంలో సుమారు 1800 మంది దరఖాస్తు చేసుకోగా 68 మందికి పొడు పట్టాలు ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు . కొత్తగా వచ్చిన ప్రభుత్వ రెండు నెలలే అయినందున తక్కువ సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎమ్మెల్యే చొరవతో భూములపై హక్కులు కల్పిస్తారనే విశ్వాసం ఈ ప్రాంత రైతులకు ప్రజలకు ఉందన్నారు. కానీ అధికారుల చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని. అటవీ అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పలకు కూడదని రైతులు పంటలను సాగు చేసుకు నేందుకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి ప్రభుత్వాన్ని కోరారు.. రాచకొండ భూ సమస్యలు పరిష్కారం కొరకు రైతుల పక్షాన నిలబడతామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్. నెట్టు శ్రీకాంత్ .మండల. పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల విజయకుమార్. కొలను వేణుగోపాల్ రెడ్డి. మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ. నాయకులు గోపరాజు బిక్షం వలిగొండ మాధవ్ . వావిళ్ళ సత్తయ్య. నల్లవోతు నరసింహ రఘు. లాలు . రాములు. నల్లవోతు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ధర్నాచౌక్ దగ్గర
# ధర్నాకు అనుమతి లేదా...?

### ప్రజాసంఘాల ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
భువనగిరి హాస్టల్ విద్యార్థులు భవ్య, వైష్ణవి మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని కోరుతూ మంగళ వారం ఉదయం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో భవ్య, వైష్ణవి న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు ధర్నా నిర్వహించాయి. అయితే..ధర్నాచౌక్ దగ్గర ధర్నాకు అనుమతి లేదంటూ అరెస్ట్ చేసిన పోలీసులు దోమలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దోమల గూడ సీఐ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లేపెస్త పిచ్చి పిచ్చి ఈశాలు దెంగితే తొక్కి చంపుత కొడకా అంటు నన్ను తీవ్ర దుర్భాష లాడారని వాసు కె యాదవ్ ,బాధిత కుటుంబాలు చెప్పాయి. కన్న బిడ్డలను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న తమని సీఐ శ్రీనివాస్ రెడ్డి దూషించారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారూ. భవ్య కుటుంబ సభ్యులను. మరియు కమిటీ బాధ్యులు వాసు కే యాదవ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.తమ బిడ్డల హత్యకు కారకులైన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. కావాలనే ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని భవ్య, వైష్ణవి కుటుంబాలు ఆరోపించాయి. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు కెయాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పుకుంటున్న




ప్రభుత్వం.. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసినా ధర్నాకు అనుమతించకపోవడం దుర్మార్గమని అన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దల హస్తం ఉండటం వల్లనే... పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భవ్య, వైష్ణవిల మరణాలకు కారణమైన వార్డెన్ శైలజా, ఆటో డ్రైవర్ ఆంజనేయులను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించేంత వరకు తమ న్యాయ పోరాటం ఆగదని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో భవ్య వైష్ణవి కుటుంబ సబ్యులు, మహిళా సంఘాలు, కుల నిర్మూలనా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభినవ్ భూరం బిసి మహిళ రాజ్యాధికార సంఘం సంక్షేమ సంఘం అధ్యక్షులు రోజ్ నేత ,ధనక్క, దరం మధు ,సురేష్ ,పిడికిలి రాజు నాయకులు పాల్గొన్నారు.

# అన్యమత ప్రచారాన్ని గోవధను నిషేధించాలి

### తహసిల్దార్‌కి వినతిపత్రం అందిస్తున్న వీహెచ్‌పి నాయకులు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో శివరాత్రి పర్వదినాన అన్యమత ప్రచారం విపరీతంగా జరుగుతుంది. రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల కాలం నుండి ధార్మిక,ఆధ్యాత్మిక చారిత్రక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం వైష్ణవం,శైవం సమానంగా విరజిల్లుతూ ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శివాలయము,నరసింహ క్షేత్రం నిత్యం భక్తుల జన సందోహాలతో అలరారుచున్నవి.ప్రభావాన్ని కోల్పోయిన అనేక ఆలయాలు దర్శనం ఇస్తాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనాటి నుండి నేటి వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకుంటున్నారు. కనుక మహాశివరాత్రి ఉత్సవాలను ఆటంకపరుస్తూ ఇక్కడ అన్యమత ప్రచారం విచ్చలవిడిగా జరుగుతున్నది.ఇతర మాత ఉత్సవాలు.మహా శివరాత్రి రోజున నిర్వహిస్తున్నారు.

హిందువులకు పరమ పవిత్రమైన సకల దేవత నిలయమైనది




గోమాత ఇట్టి గోమాతను వధించి గోమాంసం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.

ఇంతటి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజున జరిగే ఉపవాస దీక్షలు చేసేవారు ఇతరులు శాఖాహారం భుజిస్తూ మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు.వాటిని ఆటంకం కలిగిస్తున్న అన్యమత ప్రచారాన్ని గోవధను నిషేధించాలి. భక్తులకు సకల సౌకర్యాలను కల్పించి ఈ హిందువుల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడాలని వేడుకుంటున్నాము.

ఈ కార్యక్రమంలో వి హెచ్ పి యాదాద్రి జిల్లా సహ సంయోజక్ గరిశే శేఖర్, ఉష్కాగుల గిరిబాబు,నర్సింగ్ రమేష్,సూరేపల్లి శివాజీ, గోల్లూరి సాయి పట్నం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు : డా. బూర నర్సయ్య గౌడ్

**రామన్నపేట, వెలుతురు న్యూస్:**
యాదాద్రి జిల్లా రామన్నపేట మండల బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ . ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య బిజెపి రామన్నపేట మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ . బిజెపి నాయకులు ముగ్గు నరసింహ, రాపోలు నరేష్, చుక్క బాబురావు, పుట్ట బత్తుల వెంకటేష్ ,ఏన్నం రాజు, తదితరులు పాల్గొన్నారు.







## హైదరాబాద్ కళలకు ప్రపంచవ్యాప్తంగా

# గుర్తింపు తేవడానికి కృషి జరగాలి

**హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియంలో "ది కాటేజ్"**
**ఎంపోరియంను ప్రారంభించిన కేంద్ర జౌళి రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన జర్దోష్**

**వెలుతురు హైదరాబాద్, మార్చి 5:** "ది కాటేజ్"గా ప్రసిద్ధి చెందిన కాటేజ్ ఎంపోరియంను మంగళ వారం రోజున హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంలో కేంద్ర జౌళి రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన జర్దోష్ ప్రారంభించారు.

ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడిన శ్రీమతి దర్శన జర్దోష్ ఆత్మ నిర్బర్ భారత్ సాధన కోసం జరుగుతున్న అధికారులను ఆమె ఆదేశించారు.

సమర్థవంతమైన మరియు ఆచరణీయమైన మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడం ద్వారా హైదరాబాద్ హస్తకళలు, చేనేత రంగానికి అంతర్జాతీయ గుర్తింపు రావడానికి కృషి చేస్తామని శ్రీమతి దర్శన జర్దోష్ తెలిపారు. సరైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ హస్తకళా కారుల ప్రతిభ తెలిసేలా చేయాలన్నారు. విలువైన విభిన్నమైన గాల నుండి 7000 రకాల ఉత్పత్తులు ప్రదర్శించడానికి దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తుందని తెలిపారు. కుటీర పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించడానికి, సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిరంతరం కొత్త విక్రేతలను నమోదు చేసుకుంటుందని ఆయన తెలిపారు. తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలనే ఆసక్తి ఉన్నవారు తమను తాము సరఫరాదారులుగా చేర్చుకోవడానికి www.thecottage.in







వోకల్ ఫర్ లోకల్ కృషిలో భాగంగా హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియంలో "ది కాటేజ్"ఎంపోరియంను ప్రారంభించినట్టు తెలిపారు. జౌళి మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న సెంట్రల్ కాటేజ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్నపథకాల ప్రయోజనాలు పొందడానికి తెలంగాణ రాష్ట్రంలోని కుటీర పరిశ్రమల రంగం ముందుకురావాలని మంత్రి కోరారు. . తెలంగాణకు చెందిన కళాకారులు, హస్తకళాకారులు తమ చేతివృత్తుల గుర్తింపు కార్డులను పొందేందుకు చర్యలు తీసుకోవాలని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (CCIC) భారత హస్త కళలను ప్రోత్సహించడానికి సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం అనేక చర్యలు తీసుకుంటోందని ఆమె అన్నారు. ప్రతిభను ప్రదర్శించడానికి, ఉత్పత్తులకు తగిన ప్రోత్సాహం అందిస్తూ హస్తకళాకారులకు జీవనోపాధి కల్పిస్తున్న సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం ఆత్మ నిర్బర్ భారత్‌ను రూపొందించడానికి కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనోజ్ లాల్ మాట్లాడుతూ భారతదేశం నలుమూలల నుండి వివిధ ఉత్పత్తుల విభా వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని ఆయన తెలిపారు.

ఆకర్షణీయంగా ఏర్పాటైన ఈ ప్రత్యేకమైన విక్రయాల దుకాణం భారతదేశ కళలను ప్రదర్శిస్తున్నారు. కాటేజ్ ఎంపోరియం ప్రపంచంలోని వివిధ సంస్కృతులకు చెందిన కళలు, కళాఖండాలు, పురాతన వస్తువుల ను ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు. శాలువలు, చీరలు, పురుషుల దుస్తులు, ఉపకరణాలు, ఇత్తడి వస్తువులు, లోహపు వస్తువులు, పెయింటింగ్‌లు, సాంప్రదాయ భారతీయ హస్తకళలు, కళాకృతులు, టీ, మూలికా ఉత్పత్తులు, నగలు, ఉపకరణాలు వంటి అనేక రకాల వస్తువులను "ది కాటేజ్" ఎంపోరియం అందిస్తుంది.





# విద్యార్థులకు పలు సూచనలు సలహాలు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 05:**
పరీక్షల సమయం కావటంతో రంగారెడ్డి జిల్లాలోని పలు కాలేజ్ లలోని విద్యార్థులతో మాట్లాడిన అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.
ఎలాంటి పరీక్ష ఐన వొత్తిడి కి లోనవొద్దని,మనం చదవడమే కాకుండా.. మన మనసులో వాటికి దృశ్య రూపం ఇవ్వడం కూడా చాలా ఇంపార్టెంట్ అని దీనినే మైండ్ మ్యాపింగ్ అంటారని .. చదివిన అంశాలను కొన్ని గుర్తులు, బొమ్మల ద్వారా గుర్తుపెట్టుకుంటే అవి చాలా రోజులు గుర్తుంటాయనీ సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్ట్స్‌కి ఇవి బాగా ఉపయోగపడతాయని అలా చదవడం వల్ల ఎక్కువ స్కోర్ చేసే అవకాశం ఉంటుందని అన్నారు...
పరీక్షల సమయంలో పూర్తిగా భయాన్ని వదిలేసి హ్యాపీగా చదివి, పరీక్షలు రాయాలని దీంతో పాటు అయిపోయిన పరీక్షలో సరిగ్గా రాయకపోతే దాని గురించి ఎక్కువగా బాధపడి ఎలాంటి చెడు ఆలోచనలు మైండ్ లోకి రానివ్వకుండా తమ తల్లితండ్రులను గుర్తు చేసుకోవాలని అన్నారు.



# మరో ఎంపి అభ్యర్థిని ప్రకటించిన బిఆర్ఎస్

**మహబూబ్‌నగర్ అభ్యర్థిగా ఎంపి మన్నెకే ఛాన్స్**

**హైదరాబాద్,మార్చి5(వెలుతురు):**
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ వేగం పెంచింది. ఇప్పటికే నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. తాజాగా మరో అభ్యర్థిని ఖరారు చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పేరును కేసీఆర్ ఖరారు చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ సమావేశమై ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 2019 ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి బీఆర్‌ఎస్ తరఫున మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఇంకా నిర్ణయించలేదని కేసీఆర్ తెలిపారు. ముఖ్యులతో చర్చించి అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తానని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇక



కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ బీఆర్‌ఎస్ ఎంపీగా అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని ప్రకటించారు. అయితే ఇవాళ తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వయంగా కేసీఆర్ ను కలుసుకోవడంతో రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆర్ఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశాన్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈయన పేరును ప్రకటించే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. గత రెండురోజులుగా ఆయా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో చర్చించి కేసీఆర్ నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ నెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభతో కరీంనగర్ నుండి లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి శ్రీకారం చుట్టిన తర్వాత తన తొలి భారీ బహిరంగ సభను ఇక్కడే నిర్వహించడంతో కరీంనగర్ కు సెంటిమెంట్ ఉంది.



# ప్రధాని మోడీ సభకు తరలిన పేట బిజెపి నాయకులు

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 05 :**
మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్... పటాన్‌చెరువులో విజయ సంకల్పయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు మంగళవారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పలు వాహనాలలో తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో 9000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన




చేసారని వివరించారు... భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 370 కి పైగా పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.. పేట మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ సంగమేశ్వర్ బుగుడాల కృష్ణ. ఆయా గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వెలుతురు హైదరాబాద్ మార్చి 05:**
నాగర్ కర్నూల్ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులుగా నియామకైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ప్రస్తుత అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ నాయక్ ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐఎన్‌టియుసి నాయకత్వానికి మంచి అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో



భాగస్వామ్యం వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా జిల్లా బాధ్యతలు చేపట్టిన మేరావత్ లక్ష్మణ్‌కు జిల్లాలో ఐఎన్టీయూసీని బలోపేతం చేసి కార్మిక రంగానికి ఏ విధమైన సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అత్యంత వేగంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎలుక చేను సాయిబాబా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మరియు ఐ ఎన్ టి యు సి నాయకులు పి మహేష్, పి ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తన వారెవరూ ఎన్నికల్లో పోటీచేయరు

**తమ్ముళ్ల రాజకీయ ప్రవేశ ప్రచారానికి రేవంత్ తెర**
**అభివృద్ధి కోసం ఎవరు కలిసినా తప్పలేదు**
**ఎమ్మెల్యేలు కలిస్తే రాజకీయాలు అల్లడం సరికాదు**
**మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మార్చి5(వెలుతురు):**
పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ తమ్ముడు మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుటుంబంలో ఎవరూ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయరని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ వాళ్లెవరూ రాజకీయాల్లోకి రావడం కానీ, పోటీ చేయడం కానీ జరగదన్నారు. ఇదంతా బురదజల్లే ప్రచారంగా కొట్టి పారేశారు. తనను ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని తెలిపారు. సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే ఏదో జరుగుతున్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందో విమర్శించే వారే చెప్పాలని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రతిపక్షనేత ఎలా అవుతారని నిలదీశారు. దేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్దన్న అవుతారన్నారు. కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం చేస్తే..వంద రోజుల్లో తమ ప్రభుత్వం పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన మిత్రుడేనని.. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే ఏమి కాదన్నారు. తమ ప్రభుత్వ పరిపాలన రిఫరెండంగా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పోటీ చేస్తే రాష్ట్ర గౌరవం పెరుగుతుందని చెప్పారు. కాళేశ్వరంపై ఫైనల్‌గా ఎన్డీఎస్ఏ చెప్పిందే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోజుకు రెండున్నర కోట్ల ఇసుక ఆదాయం పెరిగిందని అన్నారు. జీఎస్టీ రూ.500 కోట్ల ఆదాయం పెరిగిందని చెప్పారు. ఎల్ఆర్ఎస్‌పై అధికారుల నివేదిక వచ్చాక స్పష్టత ఇస్తామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్‌పై ఇంటర్నల్ ఆడిట్ జరుగుతుందని.. రిపోర్టును బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్యాక్స్ పేయర్స్‌కు రైతు బంధు ఎందుకు.. వ్యవసాయం చేసే వారికే రైతు బంధు కావాలని అన్నారు. రైతుబంధుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అన్ని ప్రైవేటు యూనివర్సిటీలపై విచారణ జరుపుతామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్ రోజంతా ధర్నా చేయాలన్నారు.

ప్రణీత్ రావు వ్యవహారంపై సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు.జీవో 3 పై కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.





## చింతచిగురు రొయ్యల కూర

**కావల్సినవి:**

చింత చిగురు కప్పు, కాస్త పెద్ద రొయ్యలు పావుకిలో, ధనియాల పొడి చెంచా, జీలకర్రపొడి అరచెంచా, ఉల్లిపాయ ఒకటి, కొత్తిమీర కట్ట, వెల్లుల్లి రేకలు ఐదారు, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, గసగసాల పొడి చెంచా, దాల్చిన చెక్కపొడి అరచెంచా, అల్లం వెల్లులి పేస్టు చెంచా, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి ఐదు, కారం చెంచా.



**తయారీ:**

ముందుగా రొయ్యలని శుభ్రం చేసి పెట్టుకుని అందులో పసుపూ, కొద్దిగా ఉప్పూ, సగం అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వాటికి పట్టేట్టుగా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి అది వేడెక్కాక తరిగిన ఉల్లిపాయముక్కలూ, పచ్చిమిర్చీ వేసి దోరగా వేయించుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు వేగాక అందులో రొయ్యలు కూడా వేయాలి. పచ్చివాసన పోయేవరకూ వేయించి అప్పుడు మూత పెట్టి మరికాస్త సేపు మగ్గనివ్వాలి. ఇప్పుడు చింతచిగురుని అరచేతుల్లో వేసి బాగా నలిపితే పొడిలా తయారవుతుంది. దీన్ని రొయ్యల్లో వేసి మిగిలిన అల్లంవెల్లుల్లి పేస్టూ, వెల్లుల్లిరేకలూ చేర్చాలి. తర్వాత ఉప్పూ, కారం, గసగసాలపొడీ, జీలకర్రపొడి, దాల్చిన చెక్కపొడి, ధనియాలపొడి వేసుకోవాలి. అవన్నీ వేసి బాగా కలిపిన తర్వాత కాసిని నీళ్లు పోసి మూతపెట్టేయాలి. ఇందులో ప్రత్యేకించి మసాలా వేయాల్సిన అవసరం లేదు. కూర దగ్గరకు వచ్చిన తర్వాత దింపేసి, కొత్తిమీరతో అలంకరిస్తే చాలు.

## గోంగూరతో రొయ్యల కూర

**కావలసినవి:**

రొయ్యలు: పావుకిలో, గోంగూర: 4 కట్టలు(సన్నవి), పచ్చిమిర్చి: 15, ఉల్లిపాయలు: రెండు, ఎండుకొబ్బరి పొడి: టీస్పూను, అల్లంవెల్లుల్లి: 2 టీస్పూన్లు, గరం మసాలా : టీస్పూను, కారం: టీస్పూను, పసుపు: అరటీస్పూను, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, నూనె: 4 టేబుల్‌స్పూన్లు,

**తయారుచేసే విధానం:**

బాణలిలో గోంగూర, సన్నగా చీల్చిన పచ్చిమిర్చి, ఉప్పు వేసి వేయించాలి. తరవాత మిక్సీలో వేసి ముద్దలా చేయాలి. మరో బాణలిలో నూనె వేసి కాగాక ఉల్లిముక్కలు వేసి వేగాక రొయ్యలు వేసి ఓ నిమిషం ఉడికించాలి. రొయ్యల్లోంచే నీరు వస్తుంది. ఉప్పు, కారం, పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి బాగా కలపాలి. నీరు సరిపోదు అనుకుంటే కొద్దిగా పోసి ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరవాత ఎండుకొబ్బరి, గరంమసాలా, కొత్తిమీర తురుము, గోంగూర ముద్ద వేసి బాగా కలిపి నూనె తేలేవరకూ ఉడికించి దించాలి.



# రొయ్యల స్పెషల్స్

## ప్రాన్స్ సాంబార్ మసాలా

**కావల్సినవి:**

నూనె నాలుగుటేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు నాలుగు, కొబ్బరి తురుము పావుకప్పు, వెల్లుల్లి ముద్ద టేబుల్‌స్పూను, టొమాటోలు ఆరు, జీలకర్రపొడి చెంచా, పసుపు చిటికెడు, కారం చెంచా,సాంబార్ మసాలా చెంచా, నీళ్లు కప్పు, వెనిగర్ చెంచా, చక్కెర టేబుల్‌స్పూను, కొత్తిమీర కట్ట, ఉప్పు తగినంత.



**తయారీ:**

ముందుగా బాణలిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. అవి వేగాక వెల్లుల్లి ముద్ద వేయాలి. రెండు నిమిషాల తరవాత కొబ్బరి ముద్ద వేయించాలి. కొబ్బరి పచ్చివాసన పోయాక కాసిని నీళ్లు చల్లాలి. అందులో టొమాటో ముక్కలూ, తగినంత ఉప్పూ, జీలకర్రపొడి, పసుపు, కారం, సాంబార్ మసాలా వేసేయాలి. కొన్ని నిమిషాలకు ఇది గ్రేవీలా తయారవుతుంది. అప్పుడు శుభ్రం చేసిన రొయ్యలూ, నీళ్లూ, చక్కెరా, వెనిగర్ వేసి బాగా కలపాలి. రొయ్యలు ఉడికి ఇది గ్రేవీలా తయారయ్యాక కొత్తిమీర చల్లి దింపేస్తే సరిపోతుంది.

## రొయ్యల కిచిడీ

**కావల్సినవి:**

శుభ్రం చేసి, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు కప్పు, పసుపు అరచెంచా, సాంబార్ పొడి చెంచా, పచ్చిమిర్చి తరుగు చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు చెంచా, ఉప్పు తగినంత, కరివేపాకు రెబ్బలు రెండు, టొమాటో, బంగాళాదుంప ఒక్కోటి చొప్పున, కొబ్బరితురుము రెండు చెంచాలు, ఉల్లిపాయలు రెండు, బియ్యం రెండుకప్పులు, నానబెట్టిన పెసరపప్పు టేబుల్‌స్పూను, మినప్పప్పు టేబుల్‌స్పూను(నానబెట్టుకోవాలి), నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు.




**తయారీ:**

కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి తరుగూ, అల్లంవెల్లుల్లి ముద్ద, టొమాటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినప్పప్పు, తగినంత ఉప్పూ, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు.

## వంటకు నియమాలున్నాయి

- స్త్రీలు వంటచేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటే ఇంటిలోని వారంతా ఆరోగ్యంగా ఉంటారు.
- పప్పుదినుసుల్ని, కూరగాయల్ని వాడేదానికి ముందు, ఉడికించిన తర్వాత సరైన పద్ధతులు పాటించి పోషక పదార్థాలు నష్టపోకుండా జాగ్రత్త పడాలి.
- వంట చేయబోయే ముందు చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి. చేతిని తుడుచుకోడానికి మంచిగుడ్డ కాని నాప్‌కిన్ గాని వాడాలి.
- కూరలు తరగటానికి ఉపయోగించే చాకు, కత్తిపీట వంటి వాటిని కడిగిన తర్వాతే వాడాలి.
- ఆకుకూరలనూ, కాయగూరలనూ కూడా తరిగే ముందు కడగాలి.చి వంట పాత్రలను మంచినీటితో కడిగిన తర్వాతే వాటిని వాడాలి.



- పదార్థాలని ఉడికించేటప్పుడు వాటికి తగినన్ని నీళ్ళు మాత్రమే పోయాలి. ఎక్కువ నీళ్ళు పోస్తే దాంట్లోని పోషకాలు నశిస్తాయి.
- ఆవిరి మీద ఉడికించిన (లేక కుక్కరులో వండిన) పదార్థాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి.
- పదార్థాల్ని ఏవిధంగా ఉడకబెట్టినా వాటిపై తప్పక మూతలు ఉండాలి.
- ఆకు కూరలలో గడ్డి, పీచు మొదలైనవి లేకుండా చూడాలి. ఒక్కొక్కసారి ఆకుల వెనుక వైపున పురుగు గుడ్లు కూడా ఉంటాయి. అందుకే వాటిని చాలా జాగ్రత్తగా కడగాలి.
- వంటయింట్లోకి గాలి, వెలుతురు బాగారావాలి. తలుపు లెప్పుడూ మూసి ఉంచకండి. మూసి ఉంచినట్లైతే ఒక విధమైన వాసన వస్తుంది. బొద్దింకలు, సాలీళ్ళు మొదలైన క్రిములెన్నో చేరతాయి.
- వంట ఇంటిలో తడి బూజులు లేకుండా చూసుకోవాలి.
- కిచెన్‌లో రాత్రి పూట ఒక చిన్న బల్బును వేసి ఉంచితే బొద్దింకలు, పురుగులు చేరవు.
- పప్పులు కడిగిన నీళ్ళు, కూరలు ఉడికించిన నీళ్ళు సింక్‌లో పోస్తే వెంటనే మంచినీరు పోసి కడగాలి. తర్వాత కొద్దిగా డెటాల్ నీళ్ళను గాని, ఫినాయిల్ కలిపిన నీళ్ళుగాని పోస్తే మురికి వాసన ఉండదు.
- కిచెన్‌లో వంటచేసే చోటును (లేదా స్టౌ పెట్టే గట్టును) సింక్‌ను తరచుగా డెటాల్‌తో కడుగుతుండాలి.
- ఒక అరబకెట్ నీళ్ళలో 2, 3 చుక్కలు డెటాల్ వేస్తే చాలు. ఫినాయిల్ వాసన కిట్టనివారికి ఇది మంచిది.
- కూరలు తరిగేటప్పుడు వచ్చిన పై పొట్టు (లేక పెచ్చులు) ఆకుకూరల మొదళ్ళు వెంటనే తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో వేస్తుండాలి.
- వెట్‌గ్రైండర్, మిక్సీజార్‌లను వాడిన వెంటనే కడిగి శుభ్రపరచాలి.
- సింక్‌లో కలరాఉండలు వేసి ఉంచితే పురుగులు,బొద్దింకలు రావు.
- మీ పెంపుడు జంతువుల్ని ఎప్పుడూ వంటగదిలోకి రానీయకండి. గ్యాస్ స్టవ్ గురించి జాగ్రత్తలుచి గ్యాస్ స్టవ్‌ని నేలకు రెండున్నర అడుగుల ఎత్తైన బల్లపై గాని అరుగుపై గాని పెట్టి ఉంచాలి.చి స్టవ్‌కు క్రిందుగా రెండు అడుగుల దూరంలో సిలెండర్ అమర్చుకోవాలి.
- సిలెండర్‌ను ఎప్పుడూ నిటారుగా నిలబెట్టే ఉంచాలి. అంతేగాని ఏటవాలుగా గాని , అడ్డంగా గాని పెట్ట కూడదు.
- గ్యాస్ స్టవ్‌ని లైటర్‌తోనే వెలిగించడం మంచిది. అగ్గి పెట్టెవద్దు.
- గ్యాస్ స్టవ్ దగ్గర్లో పెట్రోలు, కిర్సనాయిల్ లాంటి మండే పదార్థాలేమీ ఉండకూడదు. కొద్దిపాటి వేడికే అవి అంటుకొంటాయి. కనుక చాలా ప్రమాదం.
- స్టవ్ బర్నర్ స్విచ్‌లను కట్టివేసి రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. అప్పుడు గ్యాస్ లీకేజీకి అవకాశం ఉండదు.
- మీరు వంటిల్లు తెరిచేసరికి గ్యాస్ వాసన వస్తోంటే అగ్గిపుల్ల వెలిగించడం, లైట్ స్విచ్ వేయడం చేయకండి. కిటికీలూ, తలుపులూ అన్నీ తెరచి మెకానిక్ ను పిలవండి. – గ్యాస్ స్టవ్ వెలిగించమనో, ఆర్పివేయమనో పిల్లలని పురమాయించకండి. అసలు పిల్లల్ని స్టవ్ సమీపంలోకే రానివ్వవద్దు. – వంటచేసేటప్పుడు ఎప్పుడూ కాటన్ బట్టలే ధరించండి. – గ్యాస్ స్టవ్ మీదనుండి పాత్రలను, మూకుడు, మొదలైన వాటిని దింపడానికి పట్టకారు ఉపయోగించండి.

## తాపాన్ని తగ్గించే ఫ్రూట్ యోగర్ట్

ఎండలు మండిపోతున్నాయ్. అలా అరగంట బయటికి వెళ్లొస్తే చాలు... ఒంట్లో సగం నీరు బయటికిపోతున్నట్టే అనిపిస్తుంది. అందుకే సమ్మర్ సీజన్లో తీసుకోవాల్సిన ఆహారం వేరే ఉంటుంది. ఒంటికి చల్లదనాన్ని అందించే ఆహారాన్ని తీసుకోవాలి. ఇదిగో ఈ ఫ్రూట్ యోగర్ట్ చేసుకుని తినండి.

**కావాల్సిన పదార్థాలు**

పుచ్చాకయ ముక్కలు రెండు కప్పులు, పెరుగు (చిక్కనిది) ఒక కప్పు, చక్కెర రెండు టీస్పూనులు, తేనె ఒక టేబుల్ స్పూను, కండెన్స్ డ్ మిల్క్ క్రీమ్ రెండు టీస్పూనులు, నిమ్మరసం అర టీస్పూను

**తయారుచేసే విధానం:**

పుచ్చకాయల గింజలు తీసేసి ముక్కలు కోసుకోవాలి. మరీ చిన్నవి, పెద్దవి కాకుండా మీడియం సైజులో ఉండాలి ముక్కలు. వాటిని ప్లాస్టిక్ కవర్ లో వేసి డీఫ్ ఫ్రిజ్ లో రాత్రంతా పెట్టాలి. అవి మంచుముక్కల్లా ఫ్రీజ్ అవుతాయి. ఇప్పుడు మిక్సీ గిన్నెలో ఈ పుచ్చకాయ ముక్కలు, పంచదార, మిల్క్ క్రీమ్, పంచదార, నిమ్మరసం వేసి బాగా తిప్పాలి. మెత్తటి పేస్టులా అవుతుంది. దీనిని తీసి ఒక గిన్నెలో వేసి డీఫ్రీజ్ లో గంటసేపు ఉంచాలి. ఆతరువాత మళ్లీ బయటికి తీసి మిక్సీలో వేయాలి. ఆ పేస్టు ఇంకా మృదువుగా అవుతుంది. దానిని గిన్నెలో వేసి మళ్లీ డీప్ ఫ్రిజ్ లో పెట్టాలి. ఇలా రెండు మూడు సార్లు ఫ్రిజ్ లో పెట్టి తీసి, మిక్సీ వేసి ఇలా చేస్తుంటే అది ఐస్ క్రీములా తయారవుతుంది. అంతే ఫ్రూట్ యోగర్ట్ సిద్ధమైనట్టే. దానిలో చిన్న పండ్ల ముక్కలు వేసుకుని తింటే భలే టేస్టీగా ఉంటుంది.



## 'కందిపొడి' రుచికి ఫిదా అవ్వాల్సిందే..!

తినడానికి ఎన్ని రకాల పదార్థాలున్నా... వాటిలో కొన్నింటిని తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలనే అనుభూతి కలుగుతూ ఉంటుంది. ఆ కోవకు చెందిందే మన తెలుగు వంటకం 'కంది పొడి'. ప్రతి ఒక్కరు ఎంతో ఆస్వాదిస్తూ తినగలిగే వాటిల్లో ఇదీ ఒకటి. వేడివేడి అన్నంలో కందిపొడి కలిపి అందులో కాస్తా నెయ్యివేసి తింటే ఆ రుచి వర్ణించలేనిది.... మరెందుకు ఆలస్యం 'ఆంధ్ర స్పెషల్ కంది పొడి'ని వెంటనే చేసేద్దాం...

కందిపొడి తయారీకి కావాల్సిన పదార్థాలు...

కందిపప్పు కప్పు, పుట్నాల పప్పు కప్పు, మిరపకాయలు 10 నుంచి 12, జీలకర్ర 3 టీ స్పూన్లు, మెంతులు అర స్పూను, వెల్లుల్లి 10, ఉప్పు సరిపడినంత, కరివేపాకు సరిపడినంత, ఇంగువ కొంచెం.

**తయారీ విధానం...**

* పొయ్యిమీద బాణలి పెట్టి మొదట కందిపప్పును, కాసేపటి తర్వాత పుట్నాల పప్పును వేసి చక్కగా వేయించి పక్కన పెట్టుకోవాలి.

* బాణలిలో స్పూన్ నూనె వేసి..అందులో జీలకర్ర, ఎండుమిర్చి, మెంతులు, కరివేపాకు.. చివరగా వెల్లుల్లి వేసి వేయించుకోవాలి. సన్నని మంట మీద మాత్రమే వేయించుకోవాలి. మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

* బాగా వేగాక ఈ మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి..సరిపడా ఉప్పు, కొంచెం ఇంగువ వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ చేసుకోవాలి.

* తర్వాత ఈ మిశ్రమానికి వేయించుకుని పెట్టుకున్న కందిపప్పు, పుట్నాల పప్పు జతచేసి పొడిగా అయ్యేవరకు మిక్సీ చేసుకోవాలి.

* కందిపప్పుతోపాటు, కందులు కూడా కలిపి వాడితే మరింత రుచిని ఆస్వాదిస్తారు.





* ఈ పొడిని ఇడ్లీతోపాటు ఇతర టిఫిన్లతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది.

గమనిక: కందులు, మెంతులు అదనపు రుచికోసం వినియోగించవచ్చు.

**కందిపొడి అన్నం...**

బాణలిలో రెండు లేదా మూడు స్పూన్ల నెయ్యివేసి, అందులో కరివేపాకు వేసి వేయించుకోవాలి. తర్వాత పైన తయారు చేసి పెట్టుకున్న కందిపొడిని నెయ్యిలో వేసి బాగా కలపాలి. తర్వాత అన్నం వేసుకుని కందిపొడి సరిగా కలిసేవరకు కలుపుకోవాలి. పొయ్యి ఆర్పివేసి... కొద్ది సేపటి తర్వాత తింటే రుచికరమైన కందిపొడి అన్నం తిన్న అనుభూతి మీ సొంతం.



# యువత మదిలో ఫ్యాషన్ మంత్ర

ఫ్యాషన్ రంగంలో యువత ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది. అందుకే ఏ ఊళ్లో చూసినా ఫ్యాషన్ అంటే యువత ప్రత్యేక ఆసక్తి చూపుతోంది. ఇక ఫ్యాషన్‌కు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ ఫ్యాషన్ డిజైనర్లు జాతీయ, అంతర్జాతీయ వేడుకల్లో టాలెంట్ చూపిస్తున్నారు. సత్తా చాటుతున్నారు. ఫ్యాషన్ రంగంలో హైదరాబాద్ రోజురోజుకు కొంతపుంతలు తొక్కుతోంది. నయా ట్రెండ్‌కు భాగ్యనగరం కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.

ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌లు, ఎక్స్‌పోలు, ర్యాంప్ వాక్‌లు సిటీలో 24/7 ఫ్యాషన్ హంగామా నడుస్తోంది. అందుకే యువత కూడా ఫ్యాషన్‌పై క్రేజ్ పెంచుకుంటున్నారు. ప్రతీదాన్ని ఫ్యాషన్ యాంగిల్‌లో థింక్ చేస్తున్నారు. లైఫ్‌స్టైల్ మొత్తం మార్చేసుకుంటున్నారు. తమ జీవితాన్ని తామే అందంగా తీర్చిదిద్దుకుంటున్నారు. చదువులోనూ ఫ్యాషన్ కోర్సులనే ఎంచుకుంటున్నారు. పెద్దపెద్ద ఫ్యాషన్ డిజైనర్లను ఆదర్శంగా తీసుకుని ట్రెండ్ ఫాలో అవకుండా ట్రెండ్ సెట్ చేస్తున్నారు.

ఫ్యాషన్....ఫ్యాషన్....ఫ్యాషన్... ఎక్కడ చూసినా...ఏ నోట విన్నా... ఎవరిని కదిలించినా ఇదే మాట వినిపిస్తోంది. లైఫ్‌లో ఎన్ని టెన్షన్లు ఉన్నా, ఎన్ని ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నా ఫ్యాషన్‌ను మాత్రం ఎవ్వరూ మిస్ అవడం లేదు. కాలం కంటే స్పీడ్‌గా పరిగెత్తి ప్రపంచాన్నే దున్నేయాలని అమ్మాయిలు, అబ్బాయిలు ఉత్సాహంగా ఉన్నారు. వ్యాపార రంగంలో అద్భుతాలు సృష్టించాలి అనుకునే వారికి ఫ్యాషన్ రంగంలో టన్నుల కొద్దీ అవకాశాలు ఉన్నాయి. నగరానికి చెందిన అనేక మంది ఫ్యాషన్ డిజైనర్లు ట్రెండ్స్‌ను ఒడిసి పట్టుకోవడం ద్వారా వ్యాపార, వాణిజ్య రంగాల్లో తమదైన శైలిలో దూసుకుపోతున్నారు.



**ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌లు, ఎక్స్‌పోలు, ర్యాంప్ వాక్‌లు సిటీలో 24/7 ఫ్యాషన్ హంగామా నడుస్తోంది. అందుకే యువత కూడా ఫ్యాషన్‌పై క్రేజ్ పెంచుకుంటున్నారు. ప్రతీదాన్ని ఫ్యాషన్ యాంగిల్‌లో థింక్ చేస్తున్నారు. లైఫ్‌స్టైల్ మొత్తం మార్చేసుకుంటున్నారు. తమ జీవితాన్ని తామే అందంగా తీర్చిదిద్దుకుంటున్నారు. చదువులోనూ ఫ్యాషన్ కోర్సులనే ఎంచుకుంటున్నారు. పెద్దపెద్ద ఫ్యాషన్ డిజైనర్లను ఆదర్శంగా తీసుకుని ట్రెండ్ ఫాలో అవకుండా ట్రెండ్ సెట్ చేస్తున్నారు.**

ఒకప్పుడు ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాలకు పరిమితమైన ఫ్యాషన్ ఉత్పత్తులు ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా జెండా పాతేశాయి. దీంతో దేశ విదేశాలకు ఫ్యాషన్ డిజైనర్లను ఎగుమతి చేసే స్థాయికి భాగ్యనగరం చేరుకుంది. ఫ్యాషన్ డిజైనింగ్ అంటే కేవలం డిజైనింగ్ మాత్రమే అనే అపోహ చాలా మందిలో ఉంది. కానీ ఇది నిజం కాదు. డిజైనింగ్ అంటే ఏ రంగంలో అయినా కొత్తగా ఆలోచిస్తేనే అదే ఫ్యాషన్...అదే లేటెస్ట్ ట్రెండ్. ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్య...బుల్లెట్టు దిగిందా లేదా? అన్నది పాయింట్ అనేది ఓల్డ్ డైలాగ్. సిట్యువేషన్ ఏదైనా... సీన్ ఎలాంటిదైనా చించేశామా లేదా అన్నదే లేటెస్ట్ వెపన్ అంటోంది యువత.

స్టైలింగ్, స్టిచిస్, క్లాత్ డిజైనింగ్, టైలరింగ్ కూడా ఫ్యాషన్ డిజైనింగ్ కిందకే వస్తాయి. ఫ్యాషన్ డిజైనర్లుగా స్థిరపడాలనుకునే వారికి ఈ రంగంలో ట్రైనింగ్ ఇవ్వడానికి సిటీలో చాలా కాలేజీలు ఉన్నాయి. ఫ్యాషన్ ప్రతిఒక్కరి లైఫ్‌స్టైల్‌ను మార్చేస్తోంది. హెయిర్ స్టైల్ నుంచి షూవేర్ వరకు ఫ్యాషన్ మంత్రి ఉండాల్సిందే. అందుకే సిటీలోని యువతే కాకుండా చిన్నచిన్న పట్టణాల్లో యువత కూడా ఫ్యాషన్‌కే జై కొడుతోంది. మొత్తానికి హైదరాబాద్ ఫ్యాషన్ హబ్‌గా మారుతోంది.

# లవ్లీ లాంగ్ గౌన్స్!

సెలబ్రేషన్స్‌లో వెలిగిపోవాలంటే... ఆకర్షణీయమైన ఈవెనింగ్ గౌన్స్ తప్పనిసరి. శాటిన్, నెటెడ్, సెక్విన్, ఎంబ్రాయిడరీ... ఇలా లాంగ్ గౌన్స్‌లో బోలెడన్ని వెరైటీలు. వాటిలో నప్పే గౌన్ ఎంచుకుంటే సెలబ్రెషన్ 'స్టార్' మీరే!





## బుట్ట బొమ్మల్లా!

నడుము కింద నుంచి వెడల్పుగా విస్తరించినట్టు కనిపించే గౌన్‌లో కూడా దేవకన్యలా వెలిగిపోవచ్చు. ఇందుకోసం గౌన్‌లో ఎక్కువ లేయర్లు ఉండేలా చూసుకోవాలి. అలాగని గౌన్ అసౌకర్యంగా, బరువుగా ఉండకూడదు. చూడడానికి భారీగా కనిపించినా, ధరించడానికి తేలికగా ఉండాలి.



## శాటిన్ గౌన్

సింపుల్‌గా, ఎలిగెంట్‌గా కనిపించాలనుకుంటే శాటిన్ మేడ్ లాంగ్ గౌన్ ధరించాలి. పార్టీలకు నప్పే ఈ గౌన్ బరువు కూడా చాలా తక్కువ. కాబట్టి క్రిస్మస్ వేడుకల్లో హుషారుగా పాల్గొనాలనుకుంటే, శాటిన్ గౌన్ బెస్ట్ ఆప్షన్!

## లేయర్ లాంగ్ గౌన్!

నిలువుగా ఒకే పొడవుతో ఉండే గౌన్ బోరు కొట్టిందా! అయితే అలలు అలలుగా ఎగసిపడే లేయర్ గౌన్ ఎంచుకోండి. ఛాతీ దగ్గర సెక్విన్ వర్క్‌తో, నడుము కింద నుంచి ప్లెయిన్‌గా ఉండే లేయర్ లాంగ్ గౌన్ నాజూకుగా కనిపించేలా చేస్తుంది. ఈ డ్రెస్‌తోపాటు, మెడలో చోకర్, చెవులకు స్టడ్స్ జోడిస్తే అలంకరణ పూర్తయినట్టే!

## గోళ్ళపై పూల పరిమళం!

కాస్త ఆసక్తి, అభిరుచి ఉంటే గోళ్ళను కూడా కాన్వాసుగా చేసుకోవచ్చు. నెయిల్ ఆర్ట్‌లో ప్రస్తుతం ఫ్లోరల్ డిజైన్స్ ట్రెండ్ నడుస్తోంది. నియోన్, కూల్ రంగుల నెయిల్ పాలిష్‌లను ఉపయోగించి గోళ్ళపై రకరకాల పూలను డిజైన్ చేసుకోవచ్చు. మీ వ్యక్తిత్వం, మూడ్, వేడుకను బట్టి కూడా ఫ్లోరల్ డిజైన్లను గోళ్ళపై వేసుకోవచ్చు. మెనిక్యూర్ చేసిన తర్వాత గోళ్లను హైలైట్ చేస్తూ వాటిపై నచ్చిన పువ్వులను వేస్తే ఆ లుక్కే వేరు. అప్పుడు చేతికున్న పది వేళ్లు పది కాన్వాసులను తలపిస్తాయి.

ఒక గోరుపై పూలు వేయాలంటే చుక్కల కోసం చిన్న పిన్ను, స్లెండర్ డిజైన్ బ్రష్, మూడు నెయిల్ పాలిష్ రంగులు అవసరమవుతాయి. ముందుగా హైలెట్ కావాలనుకుంటున్న రంగు నెయిల్ పాలిష్‌ను స్లెండర్ డిజైన్ బ్రష్‌తో గోరుపై వేయాలి. నెయిల్ ఆర్ట్‌లో డాటింగ్ టూల్స్ రకరకాల సైజుల్లో ఉంటే పువ్వులు మరింత క్లారిటీగా కనిపిస్తాయి. వాటితో చుక్కలు బాగా ఎలివేట్ అవుతాయి. గోళ్లపై పువ్వుల డిజైన్లు వేయడానికి బద్ధకించే వారి కోసం మార్కెట్లో ఫ్లోరల్ స్టెన్సిల్స్ కూడా లభిస్తాయి.

# ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ షాపింగ్

ఆన్‌లైన్ అలవాటయ్యాక ఫ్యాషన్ మంత్రం పఠించేవాళ్ల సంఖ్య పెరిగిపోయింది. ఒక్క క్లిక్‌తో నచ్చిన కాస్ట్యూమ్స్ వచ్చేస్తుండటంతో ఆన్..లైన్స్ ఆర్ బిజీ అయిపోతున్నాయి. ఓ కన్సల్టింగ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆన్‌లైన్ అంగట్లో ఫ్యాషన్ పొటెన్షియల్ ఏ రేంజ్‌లో ఉందో వెల్లడైంది.

**ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ షాపింగ్ చేస్తున్న మహిళల సంఖ్య..**

2015లో 1.5 కోట్లు , 2020లో 7.5 కోట్లు

**ఫ్యాషన్ ట్రెండ్స్ గురించి ఆన్‌లైన్‌లో షేర్ చేసుకుంటున్న మహిళల సంఖ్య గతేడాదితో పోలిస్తే 2020 నాటికి 110% పెరగనుంది.**

2015లో 20% , 2020లో 42%

గూగుల్‌లో సెకనుకొకరు నయా ఫ్యాషన్స్ గురించి సెర్చ్ చేస్తున్నారు.

ఆన్‌లైన్ రిటైల్ మార్కెట్‌లో ఫ్యాషన్ సెక్టార్ వాటా ఈ ఏడాది 20% ఉంటే..



వచ్చే ఏడాది నాటికి 2325% వరకు పెరగనుంది.

ఆన్‌లైన్‌లో ఫ్యాషన్ రెవెన్యూ వచ్చే ఏడాది 3540% అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది.

ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ వస్తువులదే రాజ్యం. అయితే 2020 నాటికి ఆన్‌లైన్ మార్కెటింగ్ కస్టమర్లలో ప్రతి ముగ్గురిలో ఒక్కరు లైఫ్‌స్టయిల్‌ఫ్యాషన్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేస్తారని అంచనా.



# బంగారంలాంటి మాట

మెరిసేదంతా బంగారం కాదు! అలాగని మేలిమి పసిడి తళుకులను అనుమానించ రాదు. నిన్నటి ధనత్రయోదశి మొదలు రేపటి దీపావళి, ఆపై వచ్చే కార్తీక మాసం, ఆ నెలలో వచ్చే వివాహాది శుభకార్యాలు వెరసి రానున్న రోజుల్లో మార్కెట్ స్వర్ణకాంతులీననుంది. ఇదే అదునుగా బంగారంలాంటి ఆఫర్లూ ఊరిస్తున్నాయి. అయితే ఈ ప్రకటనలకు చిత్తుకాకుండా నిఖార్సయిన పుత్తడిని పొందాలంటే ఈ జాగ్రత్తలు పాటించండి.

మజూరీ లేదు.. తరుగూ లేదు.. జీరో మేకింగ్ చార్జెస్.. కనీవినీ ఎరుగని మెగా డిస్కౌంట్.. ఈ ప్రకటనలు వింటే చాలు ఎంత కాంతలైనా కనక దాసులు అయిపోతారు. పసిడి మెరుపులు మెరిసే దుకాణాల్లో నగనిగలు చూసి కాసేపు అన్నీ మర్చిపోతారు. ఈ వీక్‌నెస్ ఉన్నట్లయితే పైడి మాయలో పడి అసలు విషయాలను విస్మరించే ప్రమాదం ఉంది. అందుకే దుకాణాదారులు ఎంత తెలివిగా మాట్లాడినా.. ప్రాథమిక విషయాలపై స్పష్టత ఉండాలి. ఇన్ని ఆఫర్లు ఇస్తున్నారంటే కాస్త ఆలోచించాల్సిందే.

బిస్కెట్ బంగారం తీసుకున్నా.. జ్యువెలరీ తీసుకున్నా.. బంగారం స్వచ్ఛత గురించి ముందుగా అడిగి తెలుసుకోవాలి. దక్షిణభారతంలో చాలావరకు నగలన్నీ 22 క్యారెట్ల బంగారంతో చేస్తుంటారు. అయితే ధరల విషయంలో హెచ్చుతగ్గులు గోల్డ్ ప్యూరిటీని బట్టే ఉంటాయి. సదరు వస్తువు 22 క్యారెట్లతో చేసిందా? 18 క్యారెట్లా, 14 క్యారెట్లతో తయారు చేసిందా..? అని వస్తువు కొనడానికి ముందే ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలి. గోల్డ్ మంచిదైనా ఆభరణంలో పొదిగిన రాళ్లు, రత్నాల నాణ్యతపైనా ఓ కన్నేయాలి. ముఖ్యంగా సేల్స్‌పర్సన్ చెప్పే మాటలు గుడ్డిగా నమ్మొద్దు. కొనడానికి ముందే ఎక్స్‌చేంజ్ చేయడానికి ఎలాంటి షరతులు ఉన్నాయో గమనించాలి. అన్నీ ఓకే అనుకుంటే తప్ప కొనుగోలు చేయరాదు.

పండుగల వేళ ఎక్స్‌చేంజ్ ఆఫర్లు బాగా ఆకర్షిస్తాయి. అయితే తెలియని నిబంధనలు చాలానే ఉంటాయి. ఆ నిబంధనలు మీకు అర్థమైతే తప్ప ముందడుగు వేయరాదు. స్వచ్ఛత విషయంలో ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నది కాదనలేని సత్యం. కాకపోతే 'ప్యూరిటీ తక్కువగా ఉందని, తరుగు ఎక్కువ అవుతుందని' ఏవో మాటలు చెప్పి దాని విలువ అమాంతంగా తగ్గించేస్తారు. అందుకే.. పాతనగలు మార్చే విషయంలో కాస్త మంచిచెడులు బేరీజు వేసుకోండి. బంగారం తూకంలో మిల్లీగ్రాములు లెక్కించడం కూడా చాలా ముఖ్యం. ఒకటికి రెండు సార్లు వెయిట్ చెక్ చేయడం తప్పనిసరి. ఇవన్నీ పాటిస్తేగాని మీ ఇల్లు మేలిమి బంగారం కాదు! చిన్న ఉంగరమైనా.. పెద్ద వడ్డాణమైనా.. ఏదైనా సరే బంగారంతో చేసిందైతే ఆ వస్తువుపై ఈ అయిదు గుర్తులు ఉన్నాయో లేదో తప్పకుండా పరిశీలించండి.

# 'చెవి' కెక్కిన టాటూ!





టాటూలు చెవికెక్కుతున్నాయి అంటే ఎవరూ చెవికెక్కించుకోకపోవచ్చు. ఇది నిజం. ఇపుడిదే ఇన్‌స్టాగ్రామ్‌లో లేటెస్ట్ ట్రెండ్. దీన్ని 'హెలిక్స్ టాటూ ట్రెండ్' అంటూ పిల్చుకుంటున్నారు. ప్రకృతిని చూసి దీన్ని వేస్తున్నామని టాటూ వేసేవారంటున్నారు. చెవిపై నుంచి కిందకు అందంగా ఆకులు, పువ్వులు స్టిక్కరింగ్ చేశారేమో అని భ్రమించేట్లు.. టాటూ వేయించుకుంటున్నారు. జుట్టుకు రబ్బర్ బాండ్ వేసుకుని మరీ అందమైన హెలిక్స్ ఆర్ట్ ఉన్న చెవుల్ని యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన అమ్మాయిలు చూపిస్తున్నారట. వీరందరూ దాదాపు తమ చెవుల సోయగాల్ని ఫొటోతీసి ఇన్‌స్టాగ్రమ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. గర్వంగా హెలిక్స్ టాటూ వేయించుకున్నామని ఫోజులు కొడుతూ కామెంట్స్ రాస్తున్నారు.



# గోధుమతో వెరైటీలు

గోధుమ పిండితో పుల్కాలు, పూరీలు, చపాతి, పరోటాలు సాధారణంగా చేస్తూనే ఉంటాం. పిల్లలు, పెద్దలు ఇష్టంగా తినే కొన్ని వంటకాలు చేసుకోవచ్చు. రైస్ కన్నా గోధుమలతో చేసిన వంటకాలు అందరూ ఇష్టపడుతుంటారు కూడా. గోధుమ పిండితో లడ్డూలు, తీపి దోశె, కారం దోశె, తీపి పొంగడాలు, కారం పొంగడాలు, మడత పూరీలు, కాజాలు వంటివి చేద్దాం రండి.

## గోధుమ లడ్డూలు

గోధుమ రవ (సన్ననిది) 4 కప్పులు,
పంచదార 3 కప్పులు
నెయ్యి 2 కప్పులు, ఏలకులు 8,
జీడిపప్పులు 16, బాదం పప్పులు 16, కిస్‌మిస్‌లు 24,
ఎండుకొబ్బరి 1 కప్పు
ముందుగా గోధుమ రవ్వను దోరగా నెయ్యి కొంచెం వేసి



**తయారు చేసే విధానం:** వేయించాలి. రవ్వను పంచాదారను కలిపి కొద్దిగా మిక్సీ పట్టాలి. బాదం, జీడిపప్పు దోరగా వేయించి ఏలకులు చేర్చి కచ్చాపచ్చగా మిక్సీ పట్టాలి. అన్నీ కలిపి ఈ పిండిలో చేర్చి బాగా కలపాలి. మిగతా నెయ్యి చేర్చి లడ్డూలుగా కట్టుకోవాలి. మెత్తగా ఉండే ఈ లడ్డూలు ఆరోగ్య రీత్యా చాలా మంచిది. పంచదారకు బదులు బెల్లం కూడా చేర్చుకోవచ్చు. బెల్లంతో చేసిన లడ్డులనూ షుగర్ పేషెంట్స్‌కు కూడా తినొచ్చు.

## కారం పొంగడాలు

బియ్యం పిండి 1 కప్పు, గోధుమ పిండి 2 కప్పులు
ఉప్పు 2 చెంచాలు, జీలకట్ట 2 చెంచాలు
అల్లం వెల్లుల్లి పేస్ట్ 4 చెంచాలు,
నూనె 1/2 కప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయలు
సన్నగా తరిగిన పచ్చిమిరపకాయలు (తగినంత)
సోడా 1/2 చెంచా, పెరుగు సరిపడినంత

**తయారు చేసే విధానం:** బియ్యం, గోధుమ పిండ్లకు పెరుగు చేర్చి



బజ్జీల పిండిమాదిరి కలుపుకోవాలి. దీనిలో జీలకర్ర, అల్లం వెల్లువి పేస్టు, పచ్చిమిరప, ఉల్లిపాయల ముక్కలు అన్నీ చేర్చి, ఉప్పు , సోడా కలుపుకోవాలి. పొంగడాలు గుంటకు నూనె రాసి ఈ పిండిని పోసి మూత పెట్టి స్టవ్ పైన సన్నని సెగతో కాల్చుకోవాలి. పొంగడాలు కొద్ది సేపటికి ఎర్రగా కాలి మంచి వాసన వస్తాయ. అపుడు తిరగవేసి మళ్లీ కొద్ది సేపు కాల్చుకుని వీటిని వేరే పళ్లెంలోకి తీసుకోవాలి. ఒకవేళ పొంగడాల పెనం లేకపోతే దోసె పెనం మీద కాస్త లావుగా అంటే వూతప్పం మాదిరి వేసుకొని కాల్చుకుంటే ఎంతో బాగుంటాయి.

## తీపు దోశెలు

గోధుమ పిండి 2 కప్పులు,
బియ్యం పిండి 4 చెంచాలు
మెత్తని బెల్లం 1 కప్పు, ఏలకులు 5
కొబ్బరికోరు 5చెంచాలు
జీడిపప్పు, బాదం పప్పులు పొడి 5 చెంచాలు
ఏలకులు 5, కొబ్బరి కోరు 5 చెంచాలు



జీడిపప్పు, బాదం పప్పు పొడి 5 చెంచాలు
నెయ్యి 1/4 కప్పు, కిస్‌మిస్‌లు 24
సోడా 1 చెంచా, పాలు 1 కప్పు

**తయారు చేసే విధానం:** ముందుగా పిండిలో అన్నీ కలిపి పాలు పోసి సోడా చేర్చి కొంచెం నీరు చేర్చుతూ దోశెల పిండిలా కలపాలి. ఈ పిండిని దోసెలపెనం మీద వేయాలి. సన్నని సెగమీద కాల్చాలి. చిన్న పిల్లలకు పెద్దవారికి కూడా ఇవి ఎంతో బాగుంటాయ.

## మసాలా దోసె

కావలసిన పదార్థాలు:
గోధుమ పిండి 4 కప్పులు
బియ్యం పిండి రెండు కప్పులు
గోధుమ రవ్వ (ఉప్మారవ) ఒక కప్పు
పెరుగు సరిపడినంత
దోసెలు వేయడానికి సరిపడినంత నూనె



**తయారు చేసే విధానం:** పిండిని పెరుగుతో కలుపుకుని ఓ గంటపాటు నిలువపెట్టాలి. ఆ తరువాత గరిటజారుగా చేసుకొని పెనాన్ని వేడి చేసి దోసెలు వేసుకోవాలి. ఇవి ఒకవైపు కాల్చితే సరిపోతాయ. వీటి మీద కావాలంటే సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు అలంకరించుకుంటే బాగుంటుంది.

# హలీం సలాం

**ఆరో నిజాం నవాబు మహబూబ్ అలీఖాన్ తన సంస్థానంలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పర్షియా నుంచి ప్రత్యేక ఆహ్వానితులు వచ్చారు. రంజాన్ ఉపవాసదీక్ష విరమణకు వడ్డించే వంటకాల్లో ఓ ప్రత్యేక డిష్ గురించి పర్షియా ప్రతినిధులు ప్రస్తావించారు. వెంటనే నవాబు షాహీ దస్తర్ ఖానా (వంటగది) సిబ్బందిని పిలిపించి ఆ వంటకాన్ని సిద్ధం చేయించారు. అదే హలీమ్. అలా పర్షియా నుంచి పరిచయమైన హలీం హైదరాబాద్ బిర్యానీలాగే ఇక్కడి వంటకమైంది.**



ఇరాన్, ఇరాక్, తదితర అరబ్ దేశాల్లో తయారయ్యే హలీంలో గోధుమలు, మాంసం, పప్పు, ఉప్పు, నూనె మాత్రమే వినియోగిస్తారు. కానీ హైదరాబాద్ హలీంకు మొదట నెయ్యి తోడైంది. ఆ తరవాత కారం, షాజీరా, లవంగాలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి జతకట్టాయి. ఆ తరువాత అనేక రకాల మార్పులతో మరింత గొప్ప రుచిని సంతరించుకుంది. ఏడో నిజాం నాటికి హలీంకు అనూహ్యమైన డిమాండ్ వచ్చింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్, సింగపూర్, ఇండోనేషియా, యెమన్, అరబ్ ఎమిరేట్స్, అమెరికా, బ్రిటన్‌లలో లొట్టలేసుకుంటూ ఆరగించే వంటకం హైదరాబాద్ హలీం..

### ఐదు దశాబ్దాల క్రితమే..

నవాబ్ ఉస్మాన్ ఆలీఖాన్ హయాంలో బ్రహ్మాండమైన ఆదరణ పొందినప్పటికీ హలీం అమ్మకాలు మాత్రం ఐదు దశాబ్దాల క్రితమే మొదలయ్యాయి. ఇరాన్ నుంచి నగరానికి వచ్చిన ఓ కుటుంబం పాతబస్తీలోని చార్మినార్ వద్ద మదీనా సర్కిల్‌లో 'మదీనా' పేరుతో హోటల్ పెట్టి హలీం విక్రయాలను ప్రారంభించింది.

### భిన్న'రుచుల' పసందు..

తొలినాళ్లలో నాన్‌వెజ్‌తో తయారైన హలీం ఇప్పుడు వెజిటేరియన్‌గా కూడా లభ్యమవుతోంది. నాన్‌వెజ్‌లో మటన్, చికెన్, బీఫ్, ఫిష్, ఈమూ హలీంలు ప్రత్యేకం. ఇందులో సైతం దక్కని, ఇరానీ, అరేబియన్, జఫ్రానీ, యమనీ విధానాల్లో తయారు చేస్తుంటారు. కొవ్వు తక్కువగా ఉండే ఈమూ హలీం తయారీ రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. వెజిటేరియన్‌లో కూడా అనేక రకాలుగా హలీం హోటల్స్‌లో దొరుకుతోంది.

### 'పిస్తా'కు ప్రత్యేక గుర్తింపు

హలీం తయారీలో నాణ్యత, ప్రమాణాలు పాటిస్తున్నందుకు హైదరాబాద్ పిస్తా హౌస్‌కు జాతీయ స్థాయిలో జియోగ్రాఫికల్ ట్యాగ్ లభించింది. పాతబస్తీలోని శాలిబండలో 1997లో ప్రారంభమైన పిస్తా హౌస్ అనతి కాలంలో దేశ విదేశాలకు విస్తరించి ప్రత్యేకతను చాటుకుంది. ఇప్పటికే ఐఎస్ఐ మార్కుతో పాటు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 514 అవార్డులు లభించాయి. ప్రతిరోజు సుమారు ఐదు క్వింటాళ్ల వరకు హలీం తయారు చేసి హైదరాబాద్‌తో పాటు దేశంలోని వివిధ నగరాల్లో 400కు పైగా ఔట్‌లెట్ల ద్వారా విక్రయిస్తున్నారు. అమెరికాలోని డల్లాస్, కాలిఫోర్నియా, న్యూజెర్సీ, తదితర ప్రాంతాల్లో 'పిస్తా'కు ఏడు బ్రాంచీలు ఉన్నాయి.

### తయారీ ప్రత్యేకం..

ఈ ప్రత్యేక వంటకం తయారీ కూడా ప్రత్యేకమే. హలీం తయారీకి కనీసం 9 గంటల సమయం పడుతోంది. తెల్లవారు జామున 4 గంటలకే తయారీ విధానం ప్రారంభమవుతుంది.

హలీం వంటకంలో మటన్, గోధుమలు, అన్ని పప్పులు, బాస్మతి బియ్యం, నెయ్యి, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉల్లిగడ్డ, పచ్చిమర్చి, యాలకులు, దాల్చినచెక్క, మిరియాలు, కొత్తిమీర, నూనె, డ్రైఫ్రూట్స్ తదితర వాటిని వినియోగిస్తారు.

ముందుగా గిన్నెలో మాంసం, నీటిని కలిపి బాగా ఉడికిస్తారు. అనంతరం గోధుమలు, బాసుమతి బియ్యం, పప్పులు, అల్లం వెల్లుల్లి పేస్ట్, మసాల దినుసులు, పచ్చిమిర్చి బాగా ఉడికించి మెత్తగా దంచుతారు. అనంతరం సమపాళ్లలో నెయ్యి కలుపుతారు.

ఫిష్ హలీంలో గోధుమలు, మసాలాలు కలిపి ఉడికించి చివరన చేప ముక్కలను కలిపి తయారు చేస్తారు.

### రుచుల్లో రకాలు.. దక్కనీ హలీం

ఇక్కడి ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా తయారు చేస్తారు. ఇందులో గోధుమలు కంటే మాంసం మోతాదు రెండింతలు అధికంగా ఉంటుంది. నెయ్యితో పాటు ఇతర దినుసులను వినియోగిస్తారు.

### ఇరానీ హలీం

ఇరానీ హలీం ఘాటుగా ఉండదు. డ్రై ఫ్రూట్స్‌తో పాటు గోధుమలు, మినపప్పు, తక్కువ మోతాదులో మసాల దినుసులు వినియోగిస్తారు.

### వెజిటేరియన్ హలీం

శాకాహారుల కోసం ప్రత్యేకంగా వెజిటేరియన్ హలీంలను కూడా కొన్ని హోటల్స్ అందిస్తున్నాయి. గోధుమ రవ్వతో పాటు మసాల దినుసులు కలిపి ఈ వంటకం చేస్తారు. దీనిలో బీన్స, క్యారెట్, కీరా, పచ్చి బటానీ కలిపి ఉడికిస్తారు. ఘాటుగా ఉండకుండా పలు హోటల్స్‌లో పెరుగు, పాలు కూడా కలుపుతారు.

### ప్యారడైజ్ స్పెషల్..

హైదరాబాద్ బిర్యానికి ప్యారడైజ్ హోటల్‌కు ఎంత పేరుందో.. స్వచ్ఛమైన హలీంకు సైతం ఇక్కడ గొప్ప ఆదరణ ఉంది. 'హలీం తయారీకి ఉపయోగించే నాణ్యమైన మాంసం, గోధుమలు, స్వచ్ఛమైన నెయ్యి, దినుసులు అన్నీ హైదరాబాదీవే'అని చెబుతారు హోటల్ మేనేజర్ అహ్మద్.

ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఇక్కడ హలీం ప్రియుల సందడి మొదలవుతుంది. 60 ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్యారడైజ్ హోటల్‌లో 28 ఏళ్ల నుంచి హలీంను రుచి చూపిస్తున్నారు.

### ధరలు ఇలా..

మటన్ హలీం రూ. 90 నుంచి 170 వరకు, చికెన్ రూ. 70 నుంచి 90 వరకు, వెజిటేరియన్ హలీం రూ.70 నుంచి రూ.90 వరకు లభిస్తోంది. వీటిలో సింగిల్, ప్లేట్, స్పెషల్, ఫ్యామిలీ, జంబో ప్యాక్ ధరలు వేర్వేర్వుగా ఉంటాయి.

### ప్రపంచానికి రుచి చూ'పిస్తా'..

ప్రపంచ వ్యాప్తంగా హలీం విక్రయాలను విస్తరించాలని నిర్ణ యించాం. ఇందుకు 'టార్గెట్ 2020'గా పెట్టుకున్నాం. ఇప్పటికే దేశంలోని మెట్రో నగరాలతోపాటు వివిధ దేశాలకు 'హైదరాబాద్ పిస్తా హలీమ్'ను ఎగుమతి చేస్తున్నాం. అమెరికాలో ప్రత్యేకంగా హలీం తయారు చేస్తున్నాం. వచ్చే ఏడాది స్విడ్జర్లాండ్, జెనీవా నగరాల్లో కేంద్రాలను ప్రారంభిస్తాం. వెబ్‌సైట్ ద్వారా కూడా ఆర్డర్ తీసుకొని పంపిస్తున్నాం.

– మహ్మద్ అబ్దుల్ మాజీద్, పిస్తాహౌస్ యాజమాని

# ప్రేక్షకుడిని ఆకట్టుకునే మాయా

విన్ క్లౌడ్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ పిక్చర్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ. రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత ఘనంగా జరిగింది. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉందని తాజా ట్రైలర్ చూస్తే




తెలుస్తోంది. డైరెక్టర్ రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పినప్పుడు, మూవీ స్క్రీన్ ప్లే విన్న వెంటనే సినిమా మంచి విజయం సాధిస్తుందని నమ్మినట్లు హీరో కిరణ్ ఆవల వెల్లడించారు. సినిమా ప్రివ్యూ వేసినప్పుడు తన నమ్మకం నిజమైందని తెలిపారు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ప్రాణం పెట్టి కొట్టాడు అని కొనియాడారు. కిరణ్ నటిస్తున్న నెక్స్ట్ మూవీ కూడా వీళ్ళకే ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తమ మూవీని ప్రోత్సహించడానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సత్యం రాజేష్, అనుదీప్ చౌదరి ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాయ చిత్రం నిర్మాత రాజేష్ ఎంతో ఉత్సాహంతో అలాగే నమ్మకంతో పెట్టుబడి పెట్టారని తెలిపారు. నేడు ప్రేక్షకుడు టెక్నికల్ గా చాలా అడ్వాన్స్డ్‌గా ఆలోచిస్తున్నాడని అందుకనే పూర్తిస్థాయిలో ప్రేక్షకుడిని ఆకట్టుకునేలా మాయా చిత్రం ఉంటుందని కిరణ్ ఆవల తెలిపారు.

# నవదీప్ లవ్‌స్టోరీస్

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తరువాత హీరోగా, సరికొత్తగా నవదీప్ గా 2.0గా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ వినూత్నంగా అందరిని ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి షీ ఈజ్ రియల్ అనే లిరికల్ వీడియోను విడుదల చేసింది చిత్రయూనిట్. గోవింద్ వసంత్ స్వరాలు అందించిన ఈ చిత్రానికి అనంత్ శ్రీరామ్ సాహిత్యాన్ని అందించారు. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు. సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు విడుదలైన ద ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్‌కు, హీరో టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలోచాలా డిఫరెంట్‌గా నవదీప్ కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.0గా అభిమానులంతాఒక ఢిఫరెంట్ కాన్సెప్ట్ తొ వుంటుందని మంచి అంచనాలతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్నారు. నేడు విడుదలైన పాటలను చూస్తుంటే వీరి అంచనాలను మరింత పెంచే విధంగా వుంది. ఎందుకుంటే నవదీప్‌ను సరికొత్తగా చూసిన వాళ్లంతా ఈసినిమాతో ఆయన కొత్త ట్రెండ్ క్రియేట్ చెయ్యబోతున్నాడని అంటున్నారు. నా లైఫ్ లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈ సినిమా కథ. నేను పాన్ ఇండియా లెవల్‌లో ప్రేమించేవాడ్ని. ప్రేమ అనే టాపిక్‌లో సో మెనీ వెరియేషన్స్ వున్నాయి. నా స్వీయ అనుభవాలే ఈ సినిమా కథ అన్నారు.



# ‘భీమా’ క్యారెక్టర్ అందరికీ గుర్తుండిపోతుంది: హీరో గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో గోపీచంద్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. ఈ సినిమా సహ నిర్మాత శ్రీధర్ గారు, కోవిడ్ సమయంలో దర్శకుడు హర్షని పరిచయం చేశారు. అప్పుడు పేస్ టైంలో ఒక కథ చెప్పారు హర్ష. కథ బావుంది కానీ ఇలాంటి సమయంలో వద్దనిపించింది. పోలీసుకి సంబధించి ఏదైనా డిఫరెంట్ కథ వుంటే చెప్పమన్నాను. ఎనిమిది నెలలు గ్యాప్ తీసుకొని భీమా ‘కథ’ చెప్పారు. కథ, భీమా క్యారెక్టరైజేషన్ చాలా నచ్చింది. అలా కథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడా చాలా నచ్చింది. అలా భీమా మొదలైయింది.



**‘భీమా’ ని బ్రహ్మరాక్షుడు అంటున్నారు.. పాత్ర ఎలా ఉండబోతుంది ?**

రాక్షసుడిని చంపాలంటే బ్రహ్మరాక్షుడు రావాలని అలా పెట్టారు. భీమా కమర్షియల్ ప్యాక్డ్ మూవీ. భీమా పాత్రలో చాలా ఇంటన్సిటీ వుంటుంది. ప్రేమ, ఎమోషన్స్, రోమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. సినిమా చూసి బయటికి వచ్చాక భీమా ప్రేక్షకుడి మనసులో నిలబడిపోతాడనే నమ్మకం వుంది. ఈ కథలో సెమీ ఫాంటసీ ఎలిమెంట్ ని దర్శకుడు చాలా అద్భుతంగా బ్లెండ్ చేశాడు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ లో అద్భుతమైన ఎమోషన్ వుంటుంది. ఆ ఎమోషన్ కి ప్రేక్షకులు నచ్చుతుందనే నమ్మకం వుంది.

**ఇప్పటికే మీరు పోలీసు పాత్రలు చేశారు కదా.. వాటికి భీమాకి ఎలాంటి వైవిధ్యం వుంటుంది?**

గోలీమార్ లో డిఫరెంట్ కాప్. ఆంధ్రుడు లవ్ స్టోరీ మీద నడుస్తుంది కానీ దాని నేపధ్యం పోలీసు కథే. శౌర్యం కూడా భిన్నమైన కథ. ఈ మూడు చిత్రాలకు పూర్తి వైవిధ్యమైన పాత్ర భీమా. ఇలాంటి పోలీసు కథలో సెమీ ఫాంటసీ ఎలిమెంట్ చాలా కొత్తగా వుంటుంది. అదే నాకు చాలా ఆసక్తిని కలిగించింది. ప్రేక్షకులకు కూడా నచ్చుతుందనే నమ్మకం వుంది.

**చాలా మంది ‘అఖండ’ తోపులుస్తున్నారు కదా.. కథ విన్నప్పుడు మీకు అలా అనిపించలేదా?**

లేదు. అఘోరాలు, కలర్ పాలెట్, మ్యూజిక్ వలన అలా అనిపించవచ్చు ఏమో కానీ భీమా పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయితే నిజంగా ‘అఖండ’ పోలిస్తే మంచిదేగా (నవ్వుతూ). భీమా పరశురామక్షేత్రంలో జరిగే కథ. అందుకే అలాంటి నేపధ్యం తీసుకున్నాం.

**భీమా కథ విన్నప్పుడు మీరు ఎలాంటి ఇన్ పుట్స్ ఇచ్చారు ?**

కథ విన్న తర్వాత నాకు అనిపించింది చెప్పాను. అయితే హర్ష చాలా అనుభవం వున్న దర్శకుడు. చాలా అద్భుతంగా తీశాడు.

చాలా ఆసక్తికరమైన స్క్రీన్ ప్లే చేశాడు. చాలా గ్రిప్పింగ్‌గా వుంటుంది, మలుపులు, సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా వుంటాయి. ఇందులో హీరో క్యారెక్టర్ పేరు భీమా. ఈ కథకు అదే పేరు యాప్ట్ అని టైటిల్ గా పెట్టడం జరిగింది.

**ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ పాత్రలు ఎలా వుంటాయి ?**

ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ ఈ రెండు పాత్రలు సినిమాలో చాలా కీలకంగా వుంటాయి. కథకు కావాల్సిన పాత్రలు. పాత్రలకు ఒక పర్పస్ వుంటుంది.

**రవిబస్రూర్ మ్యూజిక్ గురించి ?**

ట్రైలర్ లో మ్యూజిక్ అద్భుతంగా వుంది. దానికి మించి సినిమాలో వుంటుంది. మంచి మ్యూజిక్ ఇవ్వాలనే అంకితభావంతో పని చేశాడు.

**సినిమాలో శివుని నేపథ్యం వుంది. సినిమా మహా శివరాత్రికి వస్తుంది.. ఇలా ప్లాన్ చేశారా ?**

లేదండీ. అలా కలిసొచ్చింది. శివుని ఆజ్ఞ అనుకుంటాను.

**నిర్మాత రాధమోహన్ గారి గురించి ?**

రాధమోహన్ గారు నాకు చాలా క్లోజ్. ఆయనతో గతంలో పంతం సినిమా చేశాను. మేముచాలా ఫ్రెండ్లీగా వుంటాం. ఆయన జెంటిల్మెన్. సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు.

**నాన్నగారిలా దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

దర్శకత్వం చాలా కష్టమైన పని. అది నేను చేయలేను.

**మీరు ప్రభాస్ గారు కలసి సినిమా చేసే ప్లానింగ్ ఉందా?**

మేము కలసి సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాం. దానికి ఎప్పుడు టైం వస్తుందో తెలీదు. కానీ తప్పకుండా చేస్తాం.

**కొత్త సినిమాల గురించి ?**

శ్రీను వైట్ల గారితో చేస్తున్న సినిమా ముప్ఫై శాతం అయ్యింది. తర్వాత ప్రసాద్‌గారితో ఒక సినిమా వుంటుంది. రాధతో ఒక కథ వర్క్ జరుగుతోంది. అది యూవీ క్రియేషన్స్ లో వుంటుంది.

**ఆల్ ది బెస్ట్.. థాంక్ యూ..**

# ఆ ఒక్కటీ అడక్కు అంటున్న అల్లరి నరేష్

హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ‘ఆ ఒక్కటీ అడక్కు’. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. లీడ్ పెయిర్- అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా పై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ ఓహ్ మేడమ్‌ను విడుదల చేశారు. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ ఈ పాటని లాంచ్ చేశారు. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఎనర్జిటిక్ మెలోడీని అందించాడు. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్ తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్ గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాల జోడి తెరపై ఫ్రెష్ గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది. అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.



# రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ “రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి”



వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమ ర్పణలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. ముత్యాల రామదాసు గారు మరియు నున్నా కుమారి గారు సంయుక్తంగా నిర్మించిన చిత్రం “రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి”. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా నటించారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు, కలవకొలను సతీష్ సహ నిర్మాతలు. ఈ సినిమా మార్చి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు రవితేజ ,దర్శకుడు సత్యరాజ్, చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**ఈ సినిమా చేసేటప్పుడు ఏమైనా ఇబ్బంది పడ్డారా?..**

హీరో రవితేజ: రొమాంటిక్ సన్నివేశాల్లో కాస్త ఇబ్బందిపడ్డాను.

దర్శకుడు సత్య: కొంచెం కాదు చాలా ఇబ్బంది పడ్డాడు(నవ్వుతూ). హీరో, హీరోయిన్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ బాగుంటుంది. ఆ సాంగ్ తరువాత హీరోయిన్ చనిపోవడం, ఆమె చివరిగా కలిసింది హీరోనే కావడంతో.. ఆమెను ఎవరు హత్య చేశారనే పాయింట్ తో ఎంతో ఇంటెన్స్ గా కథ నడుస్తుంది. రొమాన్స్ నుంచి ఒక్కసారిగా క్రైమ్ కి టర్న్ తీసుకుంటుంది.

**మీరు నటనలో శిక్షణ ఏమైనా తీసుకున్నారా?**

**హీరో రవితేజ:** నటనలో శిక్షణ అయితే ఏమీ తీసుకోలేదు. తమిళ సినిమా చేసినప్పుడు కూడా ప్రత్యేకంగా ఏమీ నేర్చుకోలేదు. స్వతహాగా నేర్చుకుంటూ, దర్శకుల సలహాలు పాటిస్తుంటాను. ఈ సినిమాలో దర్శకుడు సత్య నా నుంచి ఆయనకు కావాల్సిన నటనను బాగా రాబట్టుకున్నారు.

**హీరో నటన పట్ల మీరు సంతృప్తి చెందారా?**

**దర్శకుడు సత్య:** నూటికి నూరు శాతం నేను సంతృప్తి చెందాను. రామదాసు గారు కూడా రష్ లో అతని నటన, మా మేకింగ్ చూసే.. ఈ సినిమాకి సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చారు.

ఈ చిత్రం ప్రేమ కథతో కూడిన క్రైమ్ థ్రిల్లర్ :దర్శకుడు సత్య రాజ్

**ఇది కులాల నేపథ్యంలో తీసిన సినిమానా? టైటిల్ అలా పెట్టడానికి కారణమేంటి?**

దర్శకుడు సత్య: సినిమాలోని రెండు పాత్రలను ఆధారం చేసుకుని ఈ టైటిల్ పెట్టడం జరిగింది. రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ ఇది. ఎక్కడా కులాల ప్రస్తావన ఉండదు. ఈ సినిమా కథ ఎంత కొత్తగా ఉండబోతుంది అనేది మీకు స్క్రీన్ మీద చూస్తే అర్థమవుతుంది.

**క్రైమ్ థ్రిల్లర్ జానర్ ను ఇష్టపడేవారు ఎందరో ఉంటారు. మరి మీరు ప్రమోషన్స్ లో ఇది క్రైమ్ థ్రిల్లర్ సినిమా అని ఎందుకు చెప్పడంలేదు?**

దర్శకుడు సత్య: టైటిల్, పోస్టర్ల వల్ల మాత్రమే ఇది ప్రేమ కథా చిత్రం అనే భావన కలుగుతుంది. కానీ టీజర్, ట్రైలర్ చూస్తే ఇది క్రైమ్ థ్రిల్లర్ సినిమా అని అర్థమైపోతుంది. కథలో పెద్ద ట్విస్ట్ ఉంటుంది. అది ప్రచార చిత్రాల్లో ఎక్కడా రివీల్ కాకుండా జాగ్రత్త పడుతున్నాం. అది స్క్రీన్ మీదే ఆడియన్స్ కి పెద్ద సర్ ప్రైజ్ లా ఉండాలని ప్లాన్ చేస్తున్నాం.

ఇప్పటివరకు ప్రచార చిత్రాల్లో ఎక్కడా చూపించని ఒక పాత్ర సినిమాలో ఉంటుంది. సినిమా చూసినప్పుడు మీకు అది సర్ ప్రైజ్ ఇస్తుంది.

# జిహెచ్ఎంసిలో బర్త్ సర్టిఫికెట్ల దందా

## చర్యలు లేకపోవడంతో కేటుగాళ్ల మాయ

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): తెలంగాణలో మరో స్కామ్ వెలుగులోకి వచ్చింది. బల్దియాలో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ స్కాం బయటపడింది. నాన్ అవెలబులిటి సర్టిఫికెట్ లేకుండానే బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లను




ఫలక్‌నుమా సర్కిల్ అధికారులు జారీ చేసిన వైనం వెలుగు చూసింది. నాన్ అవెలబులిటి సమాచారం రికార్డులలో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు ఇదే సర్కిల్ నుంచి 80 సర్టిఫికెట్స్ జారీ అయినట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, గోషామహల్ సర్కిల్స్‌లోనూ దందా జోరుగా సాగింది. 1998లో జన్మించిన వ్యక్తికి నవంబర్‌లో నాన్ అవెలబూలిటి కింద సర్టిఫికెట్ జారీ అయ్యింది. ఈ సర్టిఫికెట్లను ఆధార్, ఓటర్ ఐడీ, పాస్ పోర్ట్, లాండ్ రిజిస్ట్రేషన్‌లకు ఘరానా మోసగాళ్లు వాడుతున్నట్లు బయటపడింది. గత కమిషనర్ లోకేష్ కుమార్ హయాంలో దాదాపు 36 వేల ఫేక్ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్స్ రద్దు అయ్యాయి. ఇప్పటి వరకు దానిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో కేటుగాళ్లు రెచ్చిపోయారు. ఉన్నతాధికారుల అండదండలతోనే దందా నడుస్తున్నట్లు సమాచారం. సమస్యను బట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది. ఒక్కో సర్కిల్ నుండి రూ.3 లక్షలు, ఆదాయం ఎక్కువ ఉన్న సర్కిల్‌లో ఐదు లక్షలు నెలసరి ఆదాయం వసూలు అవుతున్న పరిస్థితి. సర్కిల్‌లో ఏఎంఓహెచ్ లేని చోట డిప్యూటీ ఈఈలను అధికారులు నియమించారు. అయితే ఇలాంటి ప్లేస్‌లో ఏఎంసీ/ రిజిస్ట్రార్‌లు బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్స్ జారీ అయ్యాయి. సీఎంఓహెచ్‌పై ఇప్పటికే తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆమె దగ్గర పని చేస్తున్న మహిళా ఉద్యోగులు సీఎమ్ఓహెచ్ తమను వేధిస్తున్నారని మేయర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. మొన్ననే నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో 84 లక్షల రూపాయలను కాజేసిన కేటుగాళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే.

# ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోండి

## బౌద్ధస్థూపాలకు పర్యాటక శోభ: మంత్రి పొంగులేటి వెల్లడి

ఖమ్మం,మార్చి5(వెలుతురు): ఎంతో చరిత్ర కలిగిన బౌద్ధ స్థూపం ప్రాధాన్యతను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన ముజ్జుగూడెం సమీపంలోని బౌద్ధ స్థూపాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బౌద్ధుల పరిపాలన, వారి చారిత్రక ఘట్టానికి ఆనవాళ్లుగా మిగిలిన ఈ స్థూపం కాలక్రమంలో మరుగునపడిందన్నారు. బౌద్ధులకు నిలయంగా పాలన సాగిన కాలంలో నేల కొండపల్లికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, ఆ చరిత్రను భావితరాలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో 8 ఎకరాల స్థలంలో చుట్టూరా అభివృద్ధి చేసేందుకు తగిన కార్యచరణ రూపొందించాలన్నారు. స్థూపం చుట్టూ, పరిసరాలను శుభ్రం చేయాలని, బస్టాండ్లు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో స్థూపానికి సంబంధించి వివరాలు తెలుపుతూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు బౌద్ధ స్థూపం వద్ద చేపట్టిన పనులు, వాటి వివరాలను కలెక్టర్ గౌతమ్‌ను అడిగి తెలుసుకున్నారు.

# సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్

## ప్రజల్లో వ్యతిరేకత మొదలయ్యింది: కొప్పుల

మంచిర్యాల,మార్చి5(వెలుతురు): సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి, లక్షెటిపేట మండలాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశ మయ్యారు. అదే విధంగా మంచిర్యాలలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో హాజీపూర్, నస్పూర్, మంచిర్యాల పట్ట ణాల ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే పుట్టిన ఉద్యమ పార్టీని ప్రజలు గెలిపించు కుంటారని, ఇక్కడి ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పాలంటే కేవలం బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ అయితేనే సాధ్యపడుతుందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ మోసాలను వివరించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా పెద్దపల్లి జిల్లాకు పేరుందదని గుర్తు చేశారు. ఈ ప్రాంతంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం తెలిసిన వ్యక్తి అయితేనే బాగుంటుందని, అధినేత కేసీఆర్ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో కేసీఆర్ నాయ కత్వంలో అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. అన్ని మతాల విశ్వాసా లను, మనోభావాలను కేసీఆర్ ప్రభుత్వం కాపాడిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# డీకే శివకుమార్‌కు సుప్రీంలో ఊరట

## మనీలాండరింగ్ కేసును కొట్టేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు భారీ ఊరట లభించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతున్న 2018 మనీలాండరింగ్ కేసును సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. కర్నాటక హైకోర్టు 2019 ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వులపై కాంగ్రెస్ నేత చేసిన అప్పీల్‌పై న్యాయమూర్తులు సూర్యకాంత్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2017లో ఆదాయపు పన్ను శాఖ జరిపిన దాడుల్లో డీకే శివకుమార్‌కు సంబంధించి ఢిల్లీలోని మూడు ప్రాంగణాల్లో సుమారు 7 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. దీంతో 2018లో డీకే శివకుమార్‌పై మనీలాండరింగ్ కేసు నమోదైంది. రోజుల తరబడి విచారణ అనంతరం 2019 సెప్టెంబర్‌లో శివకుమార్‌ను ఈడీ అరెస్టు చేసింది. ఏది ఏమైనప్పటికీ, 2019



అక్టోబర్‌లో ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తరువాత దానిని సుప్రీంకోర్టు సమర్థించింది. అయితే, ఆయన అరెస్టుకు ముందు, శివకుమార్, ఇతరులు తమకు జారీ చేసిన ఈడీ సమన్లను సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆగస్టు 2019లో జస్టిస్ అరవింద్ కుమార్, ఈ రిట్ పిటిషన్లను తోసిపుచ్చారు. దీనిపై శివకుమార్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలను కొట్టివేసిన సుప్రీంకోర్టు ఈరోజు విచారణ అనంతరం కేసును కొట్టివేసింది. ఈరోజు డీకే శివకుమార్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా సుప్రీంకోర్టు ముందు హాజరయ్యారు. మిగతా నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ, ఎస్ నాగముత్తు వాదించారు. న్యాయవాదులు పరమాత్మ సింగ్, మయాంక్ జైన్, మధుర్ జైన్ ఈ విషయాన్ని సీనియర్ న్యాయవాదులకు వివరించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో డీకే శివకుమార్‌పై దర్యాప్తును పునరుద్ధరించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇంకా పరిగణలోకి తీసుకోలేదు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే చేసిన ఇదే విధమైన పిటిషన్ కూడా హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.

# కాళేశ్వరంపై కెసిఆర్‌ను బద్నాం చేసే కుట్ర

## పిల్లర్లు కుంగితే రిపేరు చేసి నీళ్ళివ్వ వచ్చు కదా

## బతుకమ్మ చీరలకు ఎందుకు ఆర్డర్ ఇవ్వడం లేదు

## బిఆర్ఎస్ సమావేశంలో కెటిఆర్ విమర్శలు

రాజన్న సిరిసిల్ల,మార్చి5(వెలుతురు): మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడవద్దని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ విలువ ప్రజలందరికీ తెలిసిందని చెప్పారు. కాళేశ్వరం దండగా అంటూ కాంగ్రెస్ నాయకులు పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు కుంగి పోతే రిపేర్ చేయకుండా కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమపై కోపంతో నేతన్నలకు బతుకమ్మ చీరెలు ఆర్డర్ ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద బురద జల్లాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కరీంగనర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప కరీంనగర్‌కు ఆయన ఏం చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల



నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పనులను రద్దు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతుబంధు వేయలేదు. ఎల్ఆర్ఎస్‌పై రేపు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలి. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. డిసెంబర్ 9న అన్ని హామీలు నెరవేరుస్తామని రేవంత్ మాట తప్పారు. బీఆర్ఎస్ కేవలం 4 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిందేమీ లేదు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప సంజయ్ చేసిందేమీ లేదు. అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో కదన భేరి బహిరంగ సభ నిర్వహిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

# షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించండి

## బెంగాల్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో దోపిడీ, భూకబ్జా, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణముల్ నాయకుడు షేక్ షాజహాన్ కస్టడీని కలకత్తా హైకోర్టు మంగళవారం సీబీఐకి అప్పగించింది. షాజహాన్, సంబంధిత కేసు సామాగ్రిని సీబీఐకు అప్పగించడానికి బెంగాల్ పోలీసులకు సాయంత్రం 4.30 గంటల వరకు సమయం కేటాయించింది. బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఈ ఉత్తర్వును సవాలు చేయడానికి పావులు కదిపింది. అయితే తక్షణ విచారణ కోసం దాని అప్పీల్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. నిబంధనల ప్రకారం నడుచుకుంటామని పేర్కొన్న అత్యున్నత న్యాయస్థానం, రిజిస్ట్రార్ జనరల్ ముందు ఈ పిటిషన్‌ను ప్రస్తావించాలని సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని కోరింది. సీబీఐ, రాష్ట్ర పోలీసు అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం పక్కనపెట్టి, కేసును కేంద్ర ఏజెన్సీకి బదిలీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం రెండూ వేర్వేరు సవాళ్లను దాఖలు చేశాయి. సీబీఐకి మాత్రమే అప్పగించాలని ఈడీ కోరగా.. పోలీసులు దర్యాప్తును




నిర్వహించాలని రాష్ట్రం కోరింది. షేక్ షాజహాన్ జనవరి 5 నుంచి పరారీలో ఉన్నాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందం దాడులు నిర్వహించడానికి దారిలో ఉండగా అతని మద్దతుదారుల గుంపు ఈడీ అధికారులపై దాడి చేసింది. ఈడీ అధికారులపై దాడి, షాజహాన్ అదృశ్యం భారీ రాజకీయ రగడకు దారితీసింది. అధికార తృణముల్‌ను బీజేపీ లక్ష్యంగా చేసుకుంది, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ తనను కాపాడుతోందని ఆరోపించింది. 55 రోజులపాటు పరారీలో ఉన్న షాజహాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసింది. దీంతో ఆరేళ్లపాటు తృణముల్ షాజహాన్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. షాజహాను అరెస్టు చేయాలని బెంగాల్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు రోజుల అనంతరం పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. తృణమూల్ మాజీ నాయకుడు, మమతా బెనర్జీ సన్నిహితుడు బీజేపీ నాయకుడు సువేందు అధికారి "ఇది అరెస్టు కాదుబీ ఇది పరస్పర సర్దుబాటు" అని ప్రకటించారు. గత వారం బెంగాల్‌లో ఉన్నప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన పదునైన దాడికి షాజహాన్-సందేష్‌ఖాలీ వివాదం కేంద్రీకృతమై ఉంది. తృణమూల్ తన మాజీ సభ్యుడిని కాపాడుతోందని మోదీ ఆరోపించారు. మహిళల బాధలపై "కొంతమంది వ్యక్తులకు" విలువ ఇస్తున్నందుకు బెంగాల్ సీఎంను నిందించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,మార్చి5(వెలుతురు): సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్‌లో దోబిఘాట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. అనంతరం మడ్ ఫోర్ట్ దోబిఘాట్ ఫేజ్ -2లో మోడర్న్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇంఛార్జ్ వెన్నెల గద్దర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలన్నారు. మనలో మనకు ఐక్యత వచ్చి సంఘా జీవులుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేసినపుడే ప్రభుత్వాలు స్పందిస్తాయన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం పార్టీలో 30 సంవత్సరాలుగా ఉండడంతో మంత్రిని చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నన్ను హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా నియమించారు



అని చెప్పుకొచ్చారు. కుల వృత్తులు మారుతున్నాయి.. అందుకే సాంకేతికతకు అనుగుణంగా మారాలన్నారు. బలహీన వర్గాల శాఖ తరపున 119 మంది ఎమ్మెల్యేలు, మండలి సభ్యులు, లోక్ సభ, రాజ్యసభ సభ్యుల నిధులతో ఒక్కొక్కరు ఒక్కో మండలంలో దోబిఘాట్ నిర్మించాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రకృతిలో వచ్చే కల్లునీ పెద్ద పెద్ద హొటల్ లో అమ్మేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులకు మంగలి షాపులు, ఇతర కుల వృత్తులు మోడర్న్ గా మారాలి.. ప్రభుత్వ ఆదేశాలను క్షేత్ర స్థాయిలో మరింత ముందుకు తీసుకుపోవాలి అని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులకు, రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లు ప్రభుత్వం ఇస్తది ఎవరు కనెక్షన్లు కట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చాం.. ఖజానా ఖాళీ అయింది, ఆ గల్లా నిండలంటే టైం పడుతుంది అని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. బలహీన వర్గాల ఉన్నతికి కుల గణన తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి

## ఇజ్రాయిల్‌లో ఉంటున్న భారతీయులకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): ఇజ్రాయిల్-హమాస్ పోరు నేపథ్యంలో భారత ప్రభుత్వం ఇజ్రాయిల్‌లో ఉంటున్న భారతీయులకు మంగళవారం కీలక సూచనలను జారీ చేసింది. క్షిపణి దాడిలో భారతీయులు మరణించిన తర్వాత, ఈ ఆదేశాలు జారీ చేసింది. " ప్రస్తుతం భద్రతా పరిస్థితులు, స్థానిక భద్రతా సలహాల దృష్ట్యా దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే, సందర్శించే వారు ఇజ్రాయిల్ లోని సురక్షిత ప్రాంతాలకు మకాం మార్చాలని సూచించారు. రాయబార కార్యాలయం వారితో టచ్‌లో ఉంది. ఇజ్రాయిల్ అధికారులు మా పౌరులందరికీ భద్రత కల్పించాలి" అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ ద్వారా పేర్కొంది. పోస్టులో ఎంబసీ సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు, ఈమెయిల్ అడ్రస్ షేర్ చేసింది. ఎంబసీ తన పోస్ట్‌లో ఇజ్రాయెల్ జనాభా మరియు ఇమ్మిగ్రేషన్ అథారిటీ యొక్క హాట్‌లైన్ నంబర్‌ను కూడా షేర్ చేసింది. క్షిపణి దాడిలో భారతీయులు మరణించిన తర్వాత ఇండియా ఈ సూచనలను జారీ చేసింది. లెబనాన్ నుంచి ప్రయోగించిన యాంటీ ట్యాంక్ మిస్సైల్ ఇజ్రాయిల్ ఉత్తర సరిహద్దు ప్రాంతాన్ని తాకింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. ఇద్దరు గాయపడ్డారు. ముగ్గురు కూడా కేరళ రాష్ట్రానికి చెందిన వారు. చనిపోయిన వ్యక్తిని కేరళలోని కొల్లం జిల్లాకు చెందిన 31 ఏళ్ల పాట్ నిబిన్ మాక్స్‌వెల్‌గా గుర్తించారు. మాక్స్‌వెల్ రెండు నెలల క్రితమే ఇజ్రాయెల్‌కు వచ్చి, అక్కడి వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నట్లు



సమాచారం. గాయపడిన ఇద్దరు భారతీయులను బుష్ జోసెఫ్ జార్జ్ మరియు పాల్ మెల్విన్‌లుగా గుర్తించారు. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై దాడి చేసి, 1200 మందిని చంపడంతో పాటు 240 మందిని బందీలుగా పట్టుకుని గాజాలోకి తీసుకెళ్లింది. అప్పటి నుంచి ఇజ్రాయిల్ గాజాస్ట్రిప్, వెస్ట్ బ్యాంకులపై దాడులు నిర్వహిస్తోంది. మరోవైపు లెబనాన్ లోని హిజ్బుల్లా గ్రూప్ హమాస్‌కి మద్దతుగా ఇజ్రాయిల్ ఉత్తర ప్రాంతంపై దాడులు చేస్తోంది. ఇప్పటి వరకు గాజా యుద్ధంలో 30,000 మందికి పైగా మరణించినట్లు గాజాలోని ఆరోగ్య అధికారులు తెలిపారు.

# చైనాతో మాల్దీవుల కొత్త సైనిక ఒప్పందం

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): హిందూ మహాసముద్ర ప్రాంతంలో గ్లోబల్ పాలిటిక్స్ వివిధ దశల్లో రూపాంతరం చెందుతున్న వేళ, ప్రత్యేకించి భారత్‌తో మాల్దీవుల పరస్పర చర్యలు ఉద్రిక్తత సంకేతాలను చూపుతున్న సమయంలో.. మాల్దీవులు, చైనా రెండు సైనిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తాయని సమాచారం. మాల్దీవుల రక్షణ మంత్రి ఘసన్ మౌమూన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా డిప్యూటీ డైరెక్టర్ మేజర్ జనరల్ జాంగ్ బావోకున్ సోమవారం మాలేలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపిన అనంతరం సైనిక ఒప్పందాలపై సంతకాలు చేశారు. మాల్దీవుల మీడియా ప్రకారం, ఒక ఒప్పందానికి సంబంధించిన నిబంధనల ప్రకారం, చైనా ఎటువంటి ఖర్చు లేకుండా మాల్దీవులకు సైనిక సహాయం అందించడానికి ప్రతిజ్ఞ చేసింది. రెండు దేశాల సంబంధాలను పెంచడానికి ఈ ఒప్పందం కృషి చేస్తుంది. మాల్దీవుల రక్షణ మంత్రిత్వ శాఖ ఈ ఒప్పందాల వివరాలను వెల్లడించలేదు. అదనంగా, చైనీస్ పరిశోధన నౌక జియాంగ్ యాంగ్ హాంగ్ 3కి సంబంధించి ఒక సమాంతర ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నౌక ఇటీవల మాల్దీవుల్లో తన ఉనికిని చాటుకుందని మాల్దీవుల మీడియా ఉదహరించింది. ఈ ఒప్పందం హిందూ మహాసముద్ర ప్రాంతం లో సముద్ర పరిశోధనలను ప్రభావితం చేయగలదు, ఇది వారి ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేస్తుంది. సాంకేతిక సిబ్బంది మిలటరీ వారేనని.. సివిల్ డ్రెస్సుల్లో విధుల నిర్వహిస్తున్నారని మాల్దీవుల ప్రభుత్వం ఆరోపించింది. తాజాగా ఆ దేశ అధ్యక్షుడు ముయిజ్జు చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ఇండియాను దూరం పెట్టడానికి మాల్దీవుల ప్రభుత్వం వైద్య సాయం, మానవతా సాయం కోసం గతవారం శ్రీలంకతో ఒప్పందం చేసుకుంది. తాజా చైనా ఒప్పందం మాల్దీవులు-భారత్ మధ్య దూరాన్ని పెంచిందని చెప్పొచ్చు.

# సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఈసీ సిద్ధం

## ఈ నెల 13న వెలువడే అవకాశం

న్యూఢిల్లీ,మార్చి5(వెలుతురు): సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మార్చి 13న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అవుతుందని వార్తలు వస్తున్నాయి. లోక్ సభ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని ఇప్పటికే ఈసీ ప్రకటించింది. 2019లో సార్వత్రిక ఎన్నికలకు మార్చి 10న షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. మే 23 ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇప్పుడు ఇంచుమించు ఇదే విధంగా షెడ్యూల్ ఉంటుందని భావిస్తున్నారు. ప్రధాని మోదీ మార్చి 12 వరకు వివిధ రాష్ట్రాల్లో పర్యటన కొనసాగుతుంది. ఇప్పటికే తెలంగాణ నుంచి ఈ టూర్‌కు శ్రీకారం చుట్టారు. మార్చి 4న తెలంగాణ, తమిళనాడులో పర్యటించారు. మార్చి 5న తెలంగాణలోనే పర్యటన చేస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com